# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

గురువారం 6, మార్చి 2025 | 16 పేజీలు


## ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు



16లో.. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్





2లో..

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే

ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు..

కాంగ్రెస్ పై యుద్ధ భేరీ మోగిస్తున్నాం

ఏ ఎన్నికలు జరిగినా గెలుపు బీజేపీదే

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి గెలుపుతో సంబరాలు

కరీంనగర్,ప్రభాతవార్త: తెలంగాణలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల "ఛాంపియన్ ట్రోఫీ"లో బీజేపీ విజయం సాధించిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. ఒక వర్గానికి కొమ్ము కాస్తున్న కాంగ్రెస్ కు ఎమ్మెల్సీ ఎన్నికల తీర్పు గుణపాఠమన్నారు. ముస్లింలంతా ఏకమై బీజేపీని ఓడించాలని చూస్తే హిందూ సమాజమంతా కాంగ్రెస్ ను ఓడించి ఆ పార్టీకి "రంజాన్" గిఫ్ట్ ఇచ్చారన్నారు.. బీజేపీ కార్యకర్తల పోరాటాలకు హ్యాట్సాఫ్,బీజేపీకి అండగా నిలిచిన ఓటరు మహాశయులకు శిరస్సు వంచి వందనాలు తెలిపారు.

బుధవారం కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి చిన్నమైల్ అంజిరెడ్డి విజయం సాధించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర కోశాధికారి శాంతికుమార్, జిల్లా అధ్యక్షుడు గంగాడి క్రిష్ణారెడ్డి, మాజీ అధ్యక్షుడు బాస సత్యనారాయణ, మాజీ మేయర్ సునీల్ రావు తదితరులతో కలిసి బండి సంజయ్ "విక్టరీ" గుర్తును చూపిస్తూ సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు... బీజేపీ విజయానికి అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలందరికీ హ్యాట్సాఫ్. టీచర్స్, గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు ఓట్లేసి గెలిపించిన ఓటర్లకు శిరస్సు వంచి వందనాలు చెబుతున్నా. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో ఇది నాలుగో విజయం. 8 మంది ఎంపీలు, 8 మంది ఎమ్మెల్యేలతోపాటు నిన్న టీచర్స్ ఎమ్మెల్సీ, ఇయాళ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ సీటు సాధించాం.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

రూ. 5వేలు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న అధికారులు



2లో..

కోరుట్ల, ప్రభాతవార్త : పేకాట ఆడుతూ పట్టుబడ్డ వ్యక్తి వద్ద కోరుట్ల ఎస్సై 3 రూపావత్ శంకర్ లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డాడు. మండలంలోని జోగినిపల్లి శివారులో గత నెలలో మామిడితోటలో పేకాట ఆడుతూ ఎనిమిది మంది పట్టు పడగా వారి వద్ద నుండి రూ.23వేలు నగదును స్వాధీనం చేసుకొని కోరుట్ల పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ ఎనిమిది మందిలో ఏడు మంది సెల్ ఫోన్లు తిరిగి ఇచ్చి రాయికల్ మండలంలోని ఉప్పుమడుగు గ్రామానికి చెందిన..

## నేరాల నియంత్రణలో, నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం



16లో..

జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ జగిలాలు నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నా యిని,శిక్షణా సామర్థం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఎస్సారెస్పీ క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు.

# ఎమ్మెల్సీ "ఛాంపియన్ ట్రోఫీ" బీజేపీదే

మొదటి పేజీ తరువాయి..

నరేంద్రమోదీ నీతి, నిజాయితీ పాలనను, తెలంగాణకు కేంద్రం కేటాయించిన నిధులను గుర్తించడంతోపాటు కార్యకర్తలు చేసిన పోరాటాలును గుర్తు చేసుకుని అద్భుతమైన విజయాన్ని అందించినందుకు చాలా సంతోషంగా ఉంది. మా కార్యకర్తలు టీచర్లు, నిరుద్యోగులు, ప్రజల పక్షాన చేసిన పోరాటాలను గుర్తు చేశాం. లాఠీదెబ్బలను, జైలుకు వెళ్లిన సంఘటలను గుర్తు చేసినం. మోదీ ప్రభుత్వం ఉద్యోగులకు రూ.12 లక్షల వరకు పన్ను రాయితీ ఇవ్వడంతోపాటు అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసింది. అవన్నీ గుర్తు చేసినం. మా పక్షాన నిలబడ్డందుకు అనందంగా ఉంది. మొన్న ఛాంపియన్ ట్రోఫిలో ఇండియా గెలిచింది. ఆరోజు, ఈరోజు అదే చెప్పిన. మాది ఇండియా టీం. విజయం సాధించి తీరుతామని చెప్పినం. వాళ్లు డబ్బు సంచులు పంచారు. మేం ఓటర్లను నమ్ముకున్నాం. నోట్ల సంచులు ఓడిపోయాయి. ఓటర్లే గెలిచారు. ఈవీఎంలను మేనేజ్ చేసి బీజేపీ గెలుస్తుందని పదేపదే దుష్ప్రచారం చేసిన రాహుల్ గాంధీకి నేను సవాల్ విసురుతున్నా... ఈవీఎంల ద్వారా మాత్రమే కాదు... ఎమ్మెల్సీ ఎన్నికల్లో నిర్వహించిన బ్యాలెట్ పేపర్ ద్వారా కూడా బీజేపీయే గెలిచింది. దీనికేం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు.

బీజేపీని ఓడించేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ కుట్రలు చేశాయన్నారు. వాస్తవానికి బీఎస్పీ అభ్యర్థి 2వ స్థానానికి వస్తారని భావించాం. ఎప్పుడైతే బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆయనకు మద్దతిచ్చి, పైసలిచ్చిందో... అవన్నీ గమనించిన ప్రజలు ఆ అభ్యర్థిని 3వ స్థానానికి పరిమితం చేశారన్నారు. మార్పు కోరుతున్న ప్రజలకు బీజేపీ దిక్సూచిలా కన్పించిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు జరిగినా విజయపరంపర బీజేపీదే అని తెలిపారు. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ గెలుపు బీజేపీదే. ఎందుకంటే రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల అభివృద్ధికి నిధులిస్తోంది కేంద్ర ప్రభుత్వమే. సొమ్ము కేంద్రానిదైతే., సోకు రాష్ట్ర ప్రభుత్వం చేసుకుంటోందన్నారు.

రాష్ట్రంలోని 42 అసెంబ్లీ నియోజకవర్గాల ఓటర్లు రాష్ట్ర ప్రభుత్వ పాలనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ తీర్పు ఇచ్చారు. వెంటనే 6 గ్యారంటీలను అమలు చేయాలి. అట్లాగే 2 లక్షల ఉద్యోగాలను వెంటనే భర్తి చేయాలి. ఇచ్చిన మాట మేరకు రూ.4 వేల నిరుద్యోగ భ్రుతి ఇవ్వాలి. అట్లాగే ఉద్యోగ, ఉపాధ్యాయులకు పీఆర్సీని అమలు చేయాలి. 5 పెండింగ్ డీఏలు, రిటైర్డ్ మెంట్ బెన్ ఫిట్స్, జీపీఎఫ్ బకాయిలను వెంటనే చెల్లించాలి. వారితోపాటు రైతులకు, మహిళలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలాన్నారు.

ఇప్పుడు కాంగ్రెస్ కు సవాల్ విసురుతున్నా... ప్రజలంతా కాంగ్రెస్ పక్షాన ఉన్నారని భావిస్తే... తక్షణమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు.









## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఎస్సై

మొదటి పేజీ తరువాయి..

బండారు శ్రీనివాస్ సెల్ ఫోన్ మాత్రం ఇవ్వలేదు. శ్రీనివాస్ ఫోన్ తిరిగి ఇవ్వడానికి రూ. 5వేలు లంచం డిమాండ్ చేయగా బండారు శ్రీనివాస్ ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. బాధితుడు బండారి శ్రీనివాస్ బుధవారం కోరుట్లలో శంకరయ్య ఎస్సై 3కి రూ.5వేలు ఇస్తుండగా ఏసీబీ డీఎస్పి రమణమూర్తి ఆధ్వర్యంలో వల పన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్పి రమణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు, పోలీసులు లంచం కావాలని ప్రజలను పీడిస్తే తమను ఆశ్రయించాలని, వాళ్లని అవినీతి నిరోధక శాఖ ఆధ్వర్యంలో పట్టుకొని కేసులు నమోదు చేస్తామని సూచించారు. పని చేయించుకోవడం ప్రజల ప్రాథమిక హక్కుని, హక్కుకు భంగం కలిగిస్తూ లంచం తీసుకోవడం చట్టరీత్యా నేరమన్నారు.

## ప్రభు ను ఘనంగా సన్మానించిన పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ



జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

గత 20 సంవత్సరాలుగా ఎంతో ప్రతిభను కనబరుస్తూ వరుసగా క్రీడా పోటీలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి లో పథకాలు సాధిస్తూ ఇటీవల హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ నిర్వహించిన క్రీడా పోటీలలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామానికి చెందిన అంబాల ప్రభాకర్ ప్రభు జావలిన్ త్రో ఈవెంట్‌లో అత్యంత ప్రతిభను కనబరిచి హిమాచల్ ప్రదేశ్ లో జరిగే జాతీయ స్థాయి మాస్టర్ గేమ్స్ పోటీలకు ఎంపిక అయ్యారు. గత సంవత్సరం జాతీయ స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీలలో 45+ విభాగంలో హేమర్ త్రో లో ద్వితీయ స్థానంతో వెండి పత్రం సాధించి అంతర్జాతీయ పోటీలకు ఎంపిక కావడంతో తెలంగాణ మాస్టర్స్ గేమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డును సుప్రీంకోర్టు న్యాయవాది గీతా చౌదరి, తెలంగాణ మాస్టర్ గేమ్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై. రామారావుల చేతుల మీదుగా అందుకున్నారు.

ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ప్రైడ్ ఆఫ్ తెలంగాణ స్పోర్ట్స్ అవార్డు అందుకున్న ప్రభును శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ (ఎంఎస్‌పి) రాష్ట్ర నాయకులు ఇంజం వెంకటస్వామి, వాగ్గేయకారులు మచ్చ దేవేందర్, మందకృష్ణ మాదిగ ప్రధాన అనుచరులు దూడపాక శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మాదిగ ఉపకులాలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలి

### ఖమ్మంలో మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ

ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త:

మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎంఆర్పిఎస్, ఎం ఎస్ ఎఫ్ ఆధ్వర్యంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత మన్యశ్రీ మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు బుధవారం ఖమ్మంలో మాదిగల ఆత్మగౌరవ డప్పు ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఫెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు మహా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎం ఎస్ పి మహాజన సోషలిస్ట్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తూరుగంటి అంజయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన సభలో ముఖ్యఅతిథి ఏపూరి వెంకటేశ్వరరావు మాదిగ ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మాట్లాడుతూ.. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారి పిలుపు మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ పై ఏర్పాటుచేసిన ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీం అక్తర్ అందించిన నివేదికలో తప్పులు తడకలతో ఉన్నందున తక్షణమే సవరణలు చేసి మాదిగ ఉపకులాలకు 11 రిజర్వేషన్ ఫలాలను అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు. మాదిగల ఆకాంక్ష అయిన ఎస్సీ వర్గీకరణ గ్రూపులుగా కాకుండా ఏ బి సి డి లుగా వర్గీకరించి జనాభా దామాషా ప్రకారం మాదిగ ఉపకులాలతో, 58 కులాలకు న్యాయం జరగాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన మాదిగ కులం ఎంఎల్ఏ లుగా ఉన్న మాదిగలకు తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్లో తక్షణమే మాదిగలకు రెండు మంత్రి పదవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి రాష్ట్ర నాయకులు బచ్చలకూర వెంకటేశ్వర్లు ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కూరపాటి సునీల్ మాది గ కోలిక పోగు వెంకటేశ్వర్లు, వంగూరి ఆనందరావు, పగిడి కత్తులు ఈదయ్య, గాజుల నరసింహారావు, తూరుగంటి రాము, బాకీ శ్రీను, కూరపాటి ప్రభాకర్, ఎం ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రత్నాకర్, మంద గోపాలరావు, చింతిరాల రాజేష్, నాగభూషణం, బెల్లంకొండ రవి, తోళ్ళ సురేష్, కంచర్ల మోహన్, కలపాల ఏసన్న, సత్తుపల్లి నుండి శ్రీను, అశోక్, సూర్య పెల్లి నాగేశ్వరరావు, సూర్య పెల్లి, వెంకటరత్నం మాదాసు వెంకన్న, గోవిందా సురేష్, చాట్ల భాస్కర్, కొర్ల కంటి రవి, ఇలారపు మురళి, ఆధర్ల అంజన్న, ఆదర్ల ఉపేందర్, రామారావు, కోట కోటి, డేవిడ్, గద్దల రమేష్, కత్తుల శ్రీను, వినోద్, బుట్టి శ్రీను, అంబేద్కర్, నాగరాజు, శేఖర్, వెంకన్న, చిలుముల వెంకటేష్,



## బౌద్ధ స్తూపం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి

### మంజూరైన నిధులతో పనులు చేపట్టాలి

### అదనపు కలెక్టర్‌కు వినతి

ఖమ్మం మార్చి 5, ప్రభాతవార్త

ఖమ్మంజిల్లా లోని నేలకొండపల్లిలో ఉన్న బౌద్ధ స్తూపం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని, అలాగే బౌద్ధ బిక్షవులు వచ్చినప్పుడు బస చేయడానికి కావలసిన గదులు, నీటి సదుపాయం ఏర్పాటు చేయాలనీ ఇప్పటివరకు పెండింగ్ లో వున్న లక్షల రూపాయల విద్యుత్ బకాయి బిల్లులను చెల్లించాలని విజ్ఞప్తి చేస్తూ జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి కి బౌద్ధ బిక్కు బుద్ధిస్ట్ కౌన్సిల్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బిక్కు సద్ధా రక్కితః, బిక్కు ప్రజ్ఞానంద విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్లో బుధవారం అధనం కలెక్టర్ ను కలిసి వినత పత్రం అందజేశారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఆయా శాఖల ప్రభుత్వ అధికారులను, ఖమ్మం జిల్లా కలెక్టర్ ను, రాజకీయ నాయకులను, అనేక సార్లు కలిసి విన్నవించిన గాని పట్టించుకోవడం లేకపోగా. బౌద్ధ స్తూపం అభివృద్ధి కొరకు 2.5 కోట్ల రూపాయలు నిధులు విడుదల చేసినాగాని ఇంతవరకు అభివృద్ధి పనులు ప్రారంభించలేదని తెలిపారు. బౌద్ధ స్తూప అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు . మార్చి 15 నుండి జరిగే భీమ్ దీక్ష పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలోబౌద్ధ ఉపాసకలు నందిగామ రాజ్ కుమార్ దగ్గుపాటి రమాదేవి, ఈధయ్య, స్వేరోస్ శ్రీకాంత్, గద్దల ప్రవీణ్, కొమ్ము రవి, అక్బర్, సాయి, శ్రవణ్, వాసు, సందీప్, యస్సీ, ఎస్టీ, బి.సి. మైనార్టీ బహుజనులు బౌద్ధ ఉపాసకలు పాల్గొన్నారు.

# బాలిక ఆత్మహత్యకు కారణమైన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

### మూడు వేల రూపాయల జరిమానా

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ప్రేమిస్తున్నానని వెంటపడి వేధించి మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకోవడానికి కారణమైన నిందితుడికి బుధవారం మూడు సంవత్సరాల జైలు శిక్ష 3000 రూపాయల జరిమాన ఊదించారు. పెగడపల్లి పోలీస్ స్టేషన్ పరిదికి చెందిన నిందితుడు ఎట్టెం రవి వయస్సు 22 సంవత్సరాలు అనే వ్యక్తి మైనర్ బాలికను ప్రేమిస్తున్నానని వేదించగా, మనస్తాపానికి గురైన సదరు బాలిక పురుగుల మందు త్రాగి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. ఈ ఘటనలో నిందితుడిపై పెగడపల్లి పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్ ఐ కే శ్వేత కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి కోర్టు కి ఆధారాలు సమర్పించగా పిపి గారు కోర్ట్ డ్యూటీ అధికారులు సాక్ష్యులను ప్రవేశపెట్టగా, సాక్ష్యులను విచారించిన న్యాయమూర్తి నీలిమ బుధవారం నిందితుడికి 3 సంవత్సరాల జైలు శిక్ష మరియు 3000లు జరిమానా విదిస్తూ తీర్పు నిచ్చారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ... సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ శిక్ష నుండి తప్పించుకో లేరని పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ వేగవంతగా జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు. పై కేస్ లో నిందితునికి శిక్ష పడటం పడటంలో కృషి చేసిన పీపీ రామకృష్ణ రావు, సి ఎం ఎస్ ఎస్.ఐ శ్రీకాంత్ , కోర్ట్ కానిస్టేబుల్ సాగర్ మరియు సి ఎం ఎస్ కానిస్టేబుల్స్ శ్రీధర్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారు ప్రత్యేకంగా అభినందించారు.

# పేద ప్రజల సొంతింటి కళ నేరవేరబోతుంది

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే విజయ రమణారావు

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలంలోని శానగొండ గ్రామంలో బుధవారం మంజూరైన ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి భూమి పూజ చేసి స్థానిక నాయకులతో కలిసి ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి మండలంలోని ఒక గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని దాని కింద ఆ గ్రామానికి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుంది అని అందులో భాగంగా మొదటి విడుతగా మండలంలోని శానగొండ గ్రామాన్ని ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసి పేద ప్రజల సొంతింటి కళ నెరవేర్చడానికి శ్రీకారం చుట్టడం జరిగిందని ఈ గ్రామంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు ఇందిరమ్మ ఇండ్లతో పాటు సంక్షేమ పథకాలు కూడా అందుతున్నాయని పెద్దపల్లి నియోజకవర్గంలో సంవత్సరానికి 3500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు నాలుగు సంవత్స రాలకు ఒక్కో సంవత్సరానికి 3500 చొప్పున మొత్తం14వేల ఇండ్లు ఈ నియోజకవర్గనికి మంజూరు చేసే అవకాశం ఉందని అలాగే ఇల్లు లేని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఐదు లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తుందన్నారు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో 2004 నుంచి 2014 వరకు ఇల్లు లేని ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిందని బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక పది సంవత్సరాలు పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం ఈ రాష్ట్రంలో ఏ ఒక్కరి కూడా ఇల్లు ఇవ్వలేదన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మళ్లీ ఇందిరమ్మ ఇల్లు ఇల్లు లేని వారికి ఇవ్వడం జరుగుతుందని గతంలో కట్టిన ఇండ్లకు గాని ఎలాంటి బిల్లులు ప్రభుత్వం ఇవ్వదని, ఎలాంటి పైరవీలకు తావు లేకుండా కొత్తగా కట్టిన ఇండ్లను యాప్ ద్వారా ప్రభుత్వం పరిశీలించి ఇంటికి దశల వారీగా మొత్తం ఐదు లక్షలు ప్రభుత్వం ఇస్తుంది అన్నారు కొత్తగా ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే వారు ఎవరైనా మిమ్ములను ఎవరైనా డబ్బులు అడుగుతే నాకు నేరుగా ఫోన్ చేయాలని ఎవరికి కూడా ఒక్క రూపాయి కూడా లంచం ఇవ్వకూడదని ఎమ్మెల్యే విజయ రమణరావు పకడ్బందీగా ప్రజలకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జి తిరుపతి ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి మాజీ సర్పంచ్ లు ఆకుల మహేందర్, అంకం రమేష్ ,పడాల రాజు డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, నీర్ల శ్రీనివాస్,రెడ్డి రజినీకాంత్, వంగ శ్రీనివాస్,మనోహర్ రావు, రాచర్ల రాకేష్ రంగు శంకర్, చొక్కారావు, సమ్మి రెడ్డి, అరెల్లి శివాజీ గౌడ్,అశోక్,నండ్రా తిరుపతి, జీల తిరుపతి, ఐలయ్య, కుమార్ మరియు మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీలు , అధికారులు ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దయ్య దేవుడి విగ్రహ ప్రతిష్టాపన

ప్రభాతవార్త ఎలిగేడు:



ఎలిగేడు మండలం లాల పల్లె గ్రామంలోని రైతులు బుధవారం రైతులు కొలిచే ఆరాధ్య దేవుడైన పెద్దయ్య దేవుడి విగ్రహము గంగల గుట్ట వద్ద ప్రతిష్టాపన చేశారు పంట పొలాలను గొడ్డు గోదాలను రక్షించి రైతులు దేవుడుగా కొలిచే పెద్దయ్య దేవుడి విగ్రహ ప్రతిష్టాపన గ్రామస్తులందరూ కలిసి ప్రతిష్టించారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి సింగిరెడ్డి ఎల్లవ్వ రాజేశ్వర్ రెడ్డి కళ్లెం రాజిరెడ్డి మామిడి డిల్లేశ్వర్ రెడ్డి బొంతల లక్ష్మయ్య గంగయ్య పెద్ది కొమరయ్య చిగుర్ల రామయ్య కోమటిరెడ్డి మల్లారెడ్డి కోమటిరెడ్డి రాంరెడ్డి లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు

## ఓసిపి Iను సందర్శించిన డెరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవా ర్త:

సింగరేణి ఆర్జీ 3 పరిధిలోని ఓసిపి1ను డెరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్) కొప్పుల వెంకటేశ్వర్లు బుధవారం సందర్శించారు. ప్రాజెక్ట్ వ్యూ పాయింట్ నుంచి క్వారీలో కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను ఏరియా జిఎం నరేంద్ర సుధాకర రావు డెరెక్టర్‌కు వివరించారు. వారి వెంట ఎస్ఓటూజిఎం జి.రఘుపతి, మెనేజర్ ఉదయ్ హరిజన్, ఇతర అధికారులు ఉన్నారు.

## మైనర్ బాలికను వేధించిన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష

పెగడపల్లి, ప్రభాతవార్త:

మైనర్ బాలికల వేధించి ఆమె మృతికి కారణమైన వ్యక్తికి మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ. 3000 రూపాయలు జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు వెలువరించిందని ఎస్సై రవికిరణ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజరాంపల్లి గ్రామానికి చెందిన నోముల శ్రీనివాసరెడ్డి కూతురుని ఎల్లాపూర్ గ్రామానికి చెందిన ఎట్టెం రవి ప్రేమ పేరుతో వేధించగా అట్టి వేధింపులు తాళలేక శ్రీనివాస రెడ్డి కూతురు 2022 సంవత్సరంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడగా నోముల శ్రీనివాసరెడ్డి ఫిర్యాదు మేరకు క్ పెగడపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి త్వరితగతిన విచారణ పూర్తి చేసి సాక్షాదారాలను కోర్టులో ప్రవేశపెట్టగా అట్టి సాక్షులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ సిహెచ్ రామకృష్ణ పోక్సో కోర్టు న్యాయమూర్తి నీలిమ ముందు సాక్షాలను ప్రవేశపెట్టగా అట్టి సాక్షాలను పరిశీలించి ముద్దాయి ఎట్టెం రవి కి మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష , రూ. 3000 జరిమాన విధిస్తూ తీర్పు విలువరించారు. సాక్షులను కోర్టులో హాజరు పరచడంలో పాత్ర వహించిన కోర్టు కానిస్టేబుల్ సాగర్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

## ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన యువతి

కోరుట్ల, ప్రభాతవార్త:

పట్టణంలోని జూనియర్ రవీంద్ర రోడ్ లో ఓ యువతి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. కోరుట్ల ఎస్సై శ్రీకాంత్ వివరాల ప్రకారం రవీంద్ర రోడ్డు కు చెందిన వడ్లకొండ రోహిణి (22) యువతి కొంతకాలంగా మానసిక వ్యాధితో బాధపడుతుంది. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం కుటుంబ సభ్యులు బయట ఉండగా, తన రూములో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తండ్రి రాజా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించాడు.




## ధరూర్ వద్ద రోడ్డు ప్రమాదం

### - ట్రాలీ ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం ధరూర్ వద్ద మంగళవారం రాత్రి సమయంలో మెట్‌పల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు కరీంనగర్ నుండి మెట్‌పల్లి వెళ్తుండగా ట్రాలీ ఆటోను ఢీకొనడంతో ట్రాలీలో ప్రయాణిస్తున్న తారక రామారావు నగర్ కు చెందిన గంగాధర్ అనే వ్యక్తి సంఘటన స్థలంలోనే మృతి చెందాడు ఆటోలో ప్రయాణిస్తున్న మరో వ్యక్తి జలందర్ కు తీవ్ర గాయాలు కాగా జగిత్యాల ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు ప్రమాద స్థలానికి చేరుకున్న రూరల్ ఎస్సై సదకర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## వరుసగా గుడిలో పలు దొంగతనాలు వ్యక్తి అరెస్ట్

### -స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్

ముస్తాబాద్ మార్చ్ 05 ప్రభాతవార్త:




ముస్తాబాద్ మండల కేంద్రంలోని గత కొన్ని నెలలుగా ముస్తాబాద్, చుట్టు ప్రక్కల గ్రామాలైన గూడూరు, మొర్రాయిపల్లె గ్రామాలలో తాళం వేసి ఉన్న గుడిలలోకి చొరబడి హుండిని పగలగొట్టి అందులోని డబ్బులను గుడిలోని విలువైన వస్తువులను దొంగతనం చేసి వాటిని అమ్ముకొని వచ్చిన డబ్బులతో జలుసాలు చేస్తూ దొంగ అయిన తేర్లుమద్ది గ్రామానికి చెందెన మామిండ్ల ఆంజనేయులు. తండ్రి పెంటయ్య అను వ్యక్తిని బుధవారం రోజున ఉదయాన ముసాబాద్ శివారులోని ఎమ్మార్ గార్డెన్ దగ్గర పోలీసులు పట్టుకొని రిమాండ్ కి పంపామని స్థానిక ఎస్సై సిహెచ్ గణేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

## నేడు కలెక్టరేట్ ముందు ధర్నాను జయప్రదం చేయండి

### – సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త:



కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నేడు జిల్లా కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు వేల్పుల కుమారస్వామి పిలుపునిచ్చారు. 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీవోలు విడుదల చేయాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో ఆర్జీ 1లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సెక్షన్లు, ఆర్ఎఫ్‌సిఎల్, భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల్లో సంతకాలు సేకరణ చేసి కరపత్రాలు పంపిణీ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సిఐటియు ధర్నాకు పిలుపునివ్వడం జరిగిందని, ధర్నాలో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపేందర్, శివ కుమార్, హేమలత, సంగీత, కల్యాణి, ఒదమ్మ, పద్మ, స్వరూప, అనిత, జ్యోతి, స్వప్న, లోకేష్, కవిత తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎలక్షన్స్ గెలుపులో కీలక పాత్ర పోషించిన గురువులకు సన్మానం

కోరుట్ల, ప్రభాతవార్త :



ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్స్ గెలుపులో కీలక పాత్ర పోషించిన కోరుట్ల తపస్ యూనియన్ ఉపాధ్యాయులు అందే శివ ప్రసాద్, జుంభర్తి శంకరయ్య, దాసరి రమేష్, ధర్మపురి వెంకటరమణ, పిస్క రమేష్, బేతి మోహనరెడ్డి, నక్కల మహిపాల్ రెడ్డి, మంచికట్ల నాగరాజు, బొద్దుకూరి, శ్రీమన్నారాయణ, అక్కినపెల్లి వెంకటరమణ లను స్థానిక మార్కండేయ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డా " యాదగిరి బాబు, టీచర్స్ ఎమ్మెల్సీ జిల్లా కన్వీనర్ వడ్డేపల్లి శ్రీనివాసన్ ల చేతులమీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి గెలుపు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కోరుట్ల పట్టణ అద్యక్షులు బింగి వెంకటేష్, టీచర్ ఎమ్మెల్సీ అసెంబ్లీ కన్వీనర్ సుధవేని మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి ఇట్యల నవీన్, మాజీ కౌన్సలర్ మాడవేని నరేష్, సీనియర్ నాయకులు రాచమడుగు శ్రీనివాస్ రావు, తిరుమల వాసు, మాసం ప్రసాద్, చిరుమాల్ల ధనంజయ, అంబల్ల సుదర్శన్, ఉరుమాడ్ల చరణ్, పొతుగంటి శ్రీనివాస్, సంకు నరేందర్, గిన్నెల శ్రీకాంత్, ఎర్ర రాజేందర్, కంఠం ఉదయ్, ఎల్లాల నారాయణరెడ్డి గుద్దేటి రాజేందర్ బీజేవైఎం సాడిగే మహేష్, కలల సాయి చందు, నల్ల రాజ్ కుమార్ ఏలేటి రాజు తోట దుర్గాప్రసాద్, ఓం ప్రకాష్, తహర్, నెమూరి విజయ్, తైదల ప్రశాంత్, ఉప్పులుటి రాఘవులు, రాధరపు సత్యనారయణ, మిట్టపెల్లి రవీందర్, హన్మంతు మరియు బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు

### -మరిపెడ ఎస్సై బొలగాని సతీష్

మరిపెడ,మార్చి5,ప్రభాతవార్త:

వ్యాపారులు చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని మరిపెడ ఎస్సై బొలగాని సతీష్ హెచ్చరించారు. బుధవారం మండలంలోని గిరిపురం క్రాస్‌రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తున్న క్రమంలో డీలక్స్ ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించగా మండలంలోని వీరారం శివారు దంటకుంటతండాకు చెందిన భూక్య యోగి, పూసలతండాకు చెందిన వారు ఒక క్వింటా నల్లబెల్లం, 10కేజీల పటిక కనిపించిందన్నారు. వీటి విలువ సుమారు 11వేలు ఉంటుందన్నారు. అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ఖమ్మం జిల్లా తిరుమాలాయపాలెం బంధంపెల్లి గ్రామానికి చెందిన తిరుమల నాగరాజు అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా వారిని పట్టుకొని తహశీల్దారు దొడ్డారపు సైదులు వద్ద బైండోవర్ చేసి లక్ష పూచికత్తుతో మందలించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మీ ప్రాంతాల్లో అక్రమ వ్యాపారాలకు ఎవరు పాల్పడినా పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## శివసాయి క్రషర్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

కురవి,మార్చి5,ప్రభాతవార్త:

అనుమతులు లేకుండా అక్రమంగా నిర్వహిస్తున్న శివసాయి క్రషర్ నిర్వహిస్తున్న యజమానిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సంబందిత వినతిపత్రాన్ని తహాశీల్దారు సునిల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ అనుమతులు ఒకచోట నామమాత్రంగా తీసుకొని మరోచోట ఎక్కువ విస్తీర్ణంలో క్రషర్ నడుపుతూ పంటపొలాలకు నష్టం చేకురుస్తున్న శివసాయి క్రషర్‌మిల్‌పై చర్యలు తీసుకోవాలన్నారు. జనావాసాలకు దగ్గరగా ఉండడంతో బాంబుబ్లాస్టింగ్ మూలంగా ప్రజలు భయాందోళనకు గురవుతున్నారని తక్షణమే పరిమిత అనుమతిని కూడా రద్దుచేసి అక్రమంగా క్రషర్ నడిపించిన యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా మైనింగ్ అక్రమాలపై త్వరలోనే కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తామన్నారు. మండల కార్యదర్శి కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, దూదికట్ల సారయ్య, బొల్లం అనిల్ పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనాలు ఢీకొని బాలుడు మృతి

నెక్కొండ, మార్చి 5, ప్రభాతవార్త

రెండు ద్విచక్ర వాహనాలు ఎదురె దురుగా ఢీకొని ఓ మైనర్ బాలుడు మృతిచెందిన సంఘటన మండల కేంద్రంలో బుదవారం చోటు చేసుకుంది. ప్రత్యక్ష సాక్షులు, పోలిసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మాధర్ తన కొడుకు సాజిత్(16)ను ప్రభుత్వ మోడల్ స్కూల్లో 9వ తరగతి చదివిస్తున్నాడు. బుదవారం ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం కావడంతో పరీక్ష కేంద్రం వద్ద తన మిత్రులను స్కూటిపై తీసుకెళ్లి దింపి తిరిగి ఇంటికి వస్తున్న క్రమంలో వెంకటాపురం గ్రామానికి చెందిన సంతు అనే యువకుడు షైన్ బండిపై ఎదురుగా వచ్చి డీకొట్టాడు. ఈ క్రమంలో స్కూటిపై వస్తున్న సాజిత్‌తో పాటు మరో ద్విచక్రహానంపై ఉన్న సంతోష్, శివకుమార్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వెంకటాపురం గ్రామానికి చెందిన యువకులు డిగ్రీ చదువుతున్నట్లు స్థానికులు తెలిపారు. వీరిని ఆసుపత్రికి తరళిస్తున్న క్రమంలో సాజిత్ మార్గ మధ్యలో మృతిచెందాడు. మృతుడి తండ్రి మధర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

చిట్యాల, మార్చి 5 ప్రభాతవార్త :

మండలంలోని చైన్ పాక గ్రామానికి చెందిన పెద్ది కిష్ట స్వామి (59) అనే వ్యక్తి ఎంజీఎం లో చికిత్స పొందు తూ మృతి చెందిన ట్లు రెండవ ఎస్ ఐ ఈశ్వరయ్య తెలిపారు. పోలీసులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన కిష్ట స్వామి మద్యం సేవి ంచి ఇంటికి వచ్చాడు. అతని భార్య మద్యం తాగితే కుటుంబం ఎలా గడుస్తుందని అన్నట్లు చెప్పారు. దీంతో మనస్థాపానికి గురైన కృష్ణ స్వామి ఇంట్లో గుర్తుతెలియని క్రిమిసంహారక మందు తాగి ఈనెల 2 న ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ప్రధమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడని మృతుడి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఈశ్వరయ్య తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శన ర్యాలీ

భూపాలపల్లి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణలో మాదిగలకు 11 శాతం రిజర్వేషన్లు వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జి అంబాల చంద్రమోళి మాదిగ డిమాండ్ చేశారు బుధవారం జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలో డబ్బులతో ప్రదర్శన ర్యాలీని చేయడం జరిగిందని ఈ సందర్భంగా చంద్రమోళి మాదిగ మాట్లాడుతూ ఆగస్టు 1 వచ్చినటువంటి తీర్పును అనుసరించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రిటైర్డ్ జడ్జి షమీం అత్తర్ తో కమిటీ వేయడం జరిగింది కమిటీ నిర్ణయం మేరకు 15 లక్షలు ఉన్నటువంటి మాలలు ఉపకులాలకు 5 పర్సెంట్ రిజర్వేషన్లు 33 లక్షలు ఉన్నటువంటి మాదిగ మాదిగ ఉపకులాలకు 9 రిజర్వేషన్లను ఇవ్వడం పట్ల పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మరో పోరాటానికి తెరలేపి మాదిగలకు 11 రిజర్వేషన్లు ఇచ్చి ఏబిసిడిలుగా వర్గీకరించాలని డిమాండ్తో తెలంగాణ రాష్ట్రంలో లక్షల డబ్బులు వేల గొంతుల నినాదంతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వేలాది కార్యకర్తలతో కళాకారులతో మహాప్రదర్శన చేయడానికి ఆదేశించడం జరిగిందని దానిలో భాగంగానే జిల్లా కేంద్రంలో జిల్లా కేంద్రంలో మహా ప్రదర్శన చేయడం జరిగింది అని చంద్రమోళి మాదిగ తెలియజేయడం జరిగింది రెండు మంత్రి పదవులు ఇవ్వాలని అసెంబ్లీలో 11 శాతం రిజర్వేషన్లు వెంటనే ఆమోదింప చేయాలని లేనిపక్షంలో మందకృష్ణ మాదిగ కి ఆదేశాల మేరకు చంద్రమోళి మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నోముల శ్రీనివాస్ మాదిగ దోర్నాల రాజేందర్ మాదిగ అంతడుపుల సురేష్ మాదిగ దోర్నాల సారయ్య మాది గ నేర్పాటి అశోక్ మాదిగ మంద తిరుపతి మడిపల్లి సుమన్ మాదిగ రామ్ చంద్ర మాదిగ రేణిగుంట్ల సంపత్ మాదిగ మంద సాంబయ్య రోంటల సంపత్ చిట్యాల సమ్మయ్య ఆతుకూరి బాలరాజు దోర్నాల భరత్ మాదిగ ఎర్ర భద్రయ్య మాదిగ సిరుపంగ చంటి మాదిగ రేణిగుంట శంకర్ మాదిగ దొడ్డే శంకర్ మాదిగ బట్టు శ్రీనివాస్ మాదిగ మంథని చిరంజీవి మాదిగ బోడికల శ్రీకాంత్ మాదిగ ఎర్ర వంశీ మాదిగ బోడికాల సమ్మయ్య మచ్చ శ్రీకాంత్ మాదిగ మొగుళ్ల పెల్లి మండల ఇన్చార్జి రొంటల రాజ్ కుమార్ మాదిగ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనడం

# కోరుట్ల వార్త

## సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



పట్టణంలోని కేరళ హై స్కూల్ లోని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరుట్ల ఎస్సై 2 రామచంద్రం గౌడ్ సైబర్ నేరాలతో ప్రజలు ఎలా మోసపోతున్నారో వివరించారు. డ్రగ్స్ వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయి, డ్రగ్స్ తీసుకోవడం వల్ల ప్రాణాలు కూడా పోతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేరళ హై స్కూల్ కర్స్పాడెంట్ ఎం.ఏ బారి, పిన్సిపాల్ సేలినా బారి, చైర్మెన్ హాది, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో ఎల్ ఎఫ్ ఎస్ విద్యార్థి ప్రతిభ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, గోజు ర్యూ కరాటే అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం 2వ తేదిన కరీంనగర్ లో రంగనేని గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మాజీ స్పీకర్ డి శ్రీపదరావు మెమోరియల్ తెలంగాణ స్టేట్ ఇన్విటేసనల్ ఓపెన్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి జె.షణ్ముఖ తేజ కటాస్, కుమ్మిటే విభాగంలో బంగారు పతకం సాధించాడు. బంగారు పతకం సాధించిన విద్యార్థిని స్కూల్ వ్యవస్థాపకులు తుమ్మనపెల్లి సత్యనారాయణ అభినందించి, కరాటే కోచ్ అల్లె రమేష్ సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లలకు విద్యతో పాటు వారి మానసిక ఉల్లాసానికి, ఆత్మ రక్షణకు కరాటే లాంటి కార్యక్రమాలు దోహద పడతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కరెస్పాండెంట్ తుమ్మనపల్లి మనోజ్ కుమార్, ప్రిన్సిపాల్ సిరికొండ గంగాధర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## తాడిచెట్టు పైనుంచి పడి గీతా కార్మికుడికి గాయాలు

రేగొండ, మార్చి 5 ప్రభాతవార్త :

తాడిచెట్టు పైనుంచి పడి గీత కార్మికుడికి గాయాలైన సంఘటన బుధవారం మండల కేంద్రంలో జరిగింది. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన గండి సదయ్య గౌడ్ వృత్తిరీత్యా కల్లు గీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశత్తు మోకు జారి కిందపడ్డాడు. ఈ సంఘటనలో సదయ్యకు తీవ్ర గాయాలయ్యాయి. చుట్టుపక్కల వారు గమనించి బాధితున్ని 108 వాహనంలో ఆస్పత్రికి తరలించారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి

## జిల్లా విద్యాధికారి కె. రాము

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:




ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి కె .రాము అన్నారు బుధవారం స్థానిక ప్రభుత్వ గర్ల్స్ హై స్కూల్ పాఠశాల వార్షికోత్సవంలో పాల్గొని మాట్లాడారు.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు నేడు ప్రభుత్వ ప్రోత్సాహంతో విద్యతోపాటుగా క్రీడలు విజ్ఞాన సంబంధ పోటీలు వక్తృత్వ పోటీలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని ఇది శుభ పరిణామం అని వారు పేర్కొన్నారు రాబోయే పదవ తరగతి ఫలితాల్లో చక్కని ప్రతిభ కనబరచాలని విద్యార్థులందరికీ మంచి భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు ప్రభుత్వ పాఠశాలల మనుగడ ప్రభుత్వ ఉపాధ్యాయుల పైనే ఉందని క్రమశిక్షణాయుత బోధనతో చక్కని ఫలితాలు వస్తాయని ప్రతి ఉపాధ్యాయుడు ఈ దిశగా కృషిచేయాలని కోరారు చక్కని సాంస్కృతికకార్యక్రమాలు ప్రదర్శించిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి అభినందించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ వాసం భీమయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎ .రామానుజం అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లలిత మాజీ చైర్మన్ గట్ల ప్రతాప్ ఉపాధ్యాయ సంఘం నాయకులు బోనగిరి దేవయ్య బి ఆనందరావు రిటైర్డ్ ప్రధానోపాధ్యాయుడు బి పద్మాకర్ ఉపాధ్యాయులు జయశ్రీ రజిత సారాబేగం రజాక్ శ్రీనివాస్ రెడ్డి కమలాకర్ రెడ్డి కుమార్ రాజేందర్.. కుమార్.. కరుణాకర్ సత్యనారాయణ ఉమేరా తదితరులు పాల్గొన్నారు.

---

జగిత్యాల వార్త



# క్షేత్ర పర్యటనలో పాల్గొన్న తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి విద్యార్థులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:




జగిత్యాల మండలం రూరల్ గ్రామం తెలంగాణ మోడల్ స్కూల్ కండ్లపల్లి విద్యార్థులు బుధవారం రోజున పీఎం శ్రీ ఫీల్డ్ విజిట్ (క్షేత్ర పర్యటన) లో భాగంగా పోలసలోని అగ్రికల్చరల్ రీసెర్చ్ సెంటర్ అగ్రికల్చర్ కాలేజ్ నీ సందర్శించి పంటల పెంపకం పై జరుగుతున్న పరిశోధన గురించి తెలుసుకోవడం జరిగింది అనంతరం పీఎం శ్రీ ట్వినింగ్ ప్రోగ్రాంలో భాగంగా ధరూర్ క్యాంప్ లోని జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి అక్కడ జరుగుతున్న విద్య బోధన సైన్స్ మాథ్స్ సర్కిల్స్ కిచెన్ గార్డెన్ వర్మి కంపోస్ట్ గురించి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ సరిత దేవి గారు వైస్ ప్రిన్సిపల్ నాగేష్ ఉపాధ్యాయులు శివ కృష్ణ స్రవంతి కల్పన శివ కుమార్ నరేష్ పాల్గొన్నారు

---

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

## సైబర్ సెల్ డిఎస్పీ డి వి రంగ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలనీ సైబర్ సెల్ డిఎస్పీ డి వి రంగ రెడ్డి పేర్కొన్నారు.సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. సైబర్ నేరాలపై అవగాహన కల్పించి , సైబర్ నేరాలను నివారించడమే జిల్లా పోలీసుల లక్ష్యం అని సైబర్ సెల్ డిఎస్పీ డి వి రంగ రెడ్డి అన్నారు. అందులో బాగంగా నలంధ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు, సైబర్ క్రైం, షీ టీం పై అవగాహన కల్పించడంలో భాగంగా తెలంగాణ పోలీస్ ఆద్వర్యంలో సైబర్ జాగృక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా సైబర్ భద్రత తో పాటు సైబర్ నేరాలపై అవగాహన , నివారణకు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ప్రస్తుత ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్స్అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యొక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.అదే విదంగా మహిళలు



హక్కులు , రక్షణకు షీ టీం ప్రత్యేకంగా పనిచేస్తుందన్నారు. విద్యార్థినులను వేధింపులకు గురిచేసిన, ర్యాగింగ్ చేసిన కఠిన చర్యలు ఉంటాయని స్కూల్లో, కళాశాలలో, బస్టాప్ ఇతర నిర్మాణ ప్రాంతాలు ఎవరైనా అమ్మాయిలను వేధిస్తే షీ టీం పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ 8712670783 కు లేదా డయాల్ 100 కు కాల్ చేయాలన్నారు. అదే విధంగా షీ టీం పని విధానం, పోక్సో ఆక్ట్, ఈవిటిజింగ్, ర్యాగింగ్ పై అవగాహన కల్పించారు.ఈ యొక్క అవగాహన కార్యక్రమం లో షి టీం ఇంచార్జ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ దినేష్ మరియ నలంధ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

---

# కుటుంబ సభ్యుల పరామర్శ

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం తారక రామారావు నగర్ కు చెందిన కడారి గంగాధరరామారావు మంగళవారం రాత్రి ఆర్టీసీ బస్సు ట్రాలీ ఆటో ఢీకొన్న ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్

---

# బిజెపి విజయోత్సవ సంబరాలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:



అదిలాబాద్, మెదక్, కరీంనగర్, నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి అంజిరెడ్డి చిన్నమైల్ మెజారిటీ సాధించి గెలుపొందిన సందర్భంగా జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో కొడిమ్యాల బిజెపి మండల శాఖ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి యువజన నాయకులు భోగ రాకేష్, మంచాల భూమేష్, చిన్న దేవేందర్, మంచాల శ్రీనివాస్, కంచర్ల రామస్వామి, గుర్రం నరహరి, బైరి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

---

# శాసనసభాపతి గడ్డం ప్రసాద్‌ను కలిసిన మాజీ మంత్రులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

హైదరాబాద్ శాసనసభ ప్రాంగణంలో శాసన సభ పతి గడ్డం ప్రసాద్ శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు శాసనమండలి చైర్మన్ గుప్తా సుఖేందర్ రెడ్డి ని మాజీ మంత్రులు జి రాజేశం గౌడ్ మరియు సుద్దాల దేవయ్య గారు కలిసి మహాశివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపి మాజీ శాసనసభ్యులు మరియు శాసనమండలి సభ్యుల సమస్యలపై చర్చించడం జరిగింది అనంతరం మాజీ మంత్రులు జి రాజేశం గౌడ్ గౌడ్ సుద్దాల దేవయ్య శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు ని ముఖ్యమంత్రి అపాయింట్మెంట్ కోరడం జరిగింది ఈ విషయం పట్ల శాసనసభ శాఖ మంత్రివర్యులు శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించడం జరిగింది.



---

# ఆటో డ్రైవర్లు ఖాఖీ చొక్కాలు ధరించాలి

## ట్రాఫిక్ ఎస్ఐ శ్రీనివాస్

భూపాలపల్లి రూరల్ , మార్చి 5, ప్రభాతవార్త:;

ఆటో డ్రైవర్లు ఖాఖీ చొక్కా ధరించకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని భూపాలపల్లి ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్ హెచ్చరిం చారు. బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలీలో ఖాకీ చొక్కా ధరించకుండా ఆటో నడుపుతున్న డ్రైవర్లందరిని ఆపి ఆటోలను రాణా తరలించి జరిమానాలు విధించారు. అనంతరం ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలు ప్రతీ ఒక్కరు తప్పక పాటించాలన్నారు. డ్రైవర్లంతా లైసెన్స్ కలిగి ఉండాలని సూచించారు. అతివేగంగా వెళ్లడం, పరిమితికి మించి వాహనదారులను ఆటోలో ఎక్కిం చడం వంటివి చేస్తే చర్యలు తప్పవన్నారు. కాలం చెల్లిన ఆటోలను నడపవద్దని. ప్రతీ ఆటోకు నెంబర్లెట్ తప్పనిసరిగా ఉం డాలని, పోలీసుల నెంబర్లు సైతం ఆటోల టాప్లపై వ్రాయించుకోవాలని, ఆటో సీరియల్ నెంబర్లను సైతం అమర్చుకోవాలన్నారు. ఇక నుంచి ఆటోలపై ట్రాఫిక్ పోలీసుల నిరంతర నిఘా ఉంటుందని, నిబంధనలు అతిక్రమించే ఎవరిని వదిలే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.

# ఆలయ అర్చకుడిపై దాడిచేయడం పట్ల నిరసన

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



ఎండోమెంట్ ఆధీనంలోని ఆలయ అర్చకులపై అఘాయిత్యాలకు పాల్పడితే ఉపేక్షించబోమని, ఒక వైపు సీఎం రేవంత్ రెడ్డి హెచ్చరించినా ఎక్కడో ఓ చోట ఇలాంటి ఘటనలు పునరవృత కావడం దురదృష్టకరమని అర్చకులు పట్టణంలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. తాజాగా మెట్పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకటరావుపేట లో హర హర మహాదేవ శివాలయ అర్చకుడిని కొందరు అడ్డుకొని, అక్కడి ఆలయానికి తాళం వేసి సేవలను స్తంభింప చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని మెట్పల్లి మండల ధూప, దీప, నైవేద్య కమిటీ అధ్యక్షుడు సత్య కృష్ణ ప్రసాద్ శర్మ తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ..తెలంగాణ ప్రభుత్వం దేవాదాయ, ధర్మాదాయ శాఖ ధూప, దీప, నైవేద్యం పథకం కింద మంజూరైన మెట్పల్లి మున్సిపల్ పరిధిలోని వెంకటరావుపేట హరహర మహాదేవ శివాలయానికి అర్చకుడిగా ఉద్దవ్ బాబా యోగి రాజు నియమిస్తూ 2022వ సంవత్సరంలో ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని పేర్కొన్నారు. గత 15 సంవత్సరాలుగా ఆలయ పూజారిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్న సాధువు ఉద్దవ్ బాబా యోగి రాజు పై వెంకట్రావు పేట గ్రామానికి చెందిన కొందరు దురుసుగా ప్రవర్తిస్తూ తమ సామాజిక వర్గానికి చెందిన కుల దైవం పేరిట బోర్డు ఏర్పాటు చేయాలంటూ దౌర్జన్యం చేస్తూ.. అర్చకుడి నుండి బలవంతంగా తాళాలు లాక్కొని, వారం రోజులుగా ఆలయ ధూప, దీప, నైవేద్య సేవలను స్తంభింప చేశారని ఆరోపించారు. దీనిపై అర్చక కమిటీ బుధవారం స్థానిక ఆలయ ఆవరణలో సమావేశమై వివాదానికి కారణమైన వారిని పిలిచి వివరణ కోరగా.. వారు పొంతన లేని సమాధానాలతో నిరోధారణమైన ఆరోపణలు చేస్తూ ఆలయ అర్చకుడి విధులకు భంగం కలిగిస్తు, భక్తుల మనోభావాలను గాయపరుస్తున్నారని తెలిపారు. ఇప్పటికైనా బలవంతంగా అర్చకుడి నుండి లాక్కున్న తాళాలను అప్పజెప్పి ఆలయ నిర్వహణకు ఆటంకం లేకుండా సహకరించాలని, లేనియెడల సంబంధిత జిల్లా ఎండోమెంట్ మరియు జిల్లా పోలీసు అధికారి, సంబంధిత కలెక్టర్ కు తగు చర్య నిమిత్తం ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ధూప, దీప, నైవేద్య ఆలయ అర్చక కమిటీ సభ్యులు వెంకటేశ్వర శర్మ, ధరూర్ కృష్ణమాచార్యులు, టి కిషోర్ పంతులు, గద్దె లక్ష్మణస్వామి, రామ బ్రహ్మ స్వామి, చక్రపాణి స్వామి, ఆలయ ధర్మకర్త బ్యాంకు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాద్యత

## కమిషనర్ మోహన్

మెట్ పల్లి టౌన్ ప్రభాత వార్త:

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతా అని కమిషనర్ మోహన్ అన్నారు స్వచ్ఛ సర్వేక్షన్ 202425 లో భాగంగా బుదవారం మున్సిపల్ కమిషనర్ టీ మోహన్ 25,వ వార్డులో తడి చెత్త, పొడి చెత్త, హానికరమైన చెత్త గురించి అవగాహన కలిగిస్తూ ప్రజలు చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందివ్వాలని 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం గల ప్లాస్టిక్ నిషేధంపై వార్డు ప్రజలకు అవగాహన కల్పించి నారు అనంతరం కమిషనర్ మాట్లాడుతూ ఈరోజు 25, వార్డులో తడి చెత్త పొడి చెత్త హానికరమైన చెత్త గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తూ చెత్తను వేరు చేసి ఇవ్వాలని ఇంట్లో నుంచి వచ్చే తడి చెత్తను కంపోస్ట్ యాడ్ కు తరలించి ఎరువు తయారు చేస్తున్నామని తెలిపినారు ఇంట్లో నుంచి వచ్చే పొడి చెత్తను పొడి వనరుల సేకరణ కేంద్రానికి తరలించడం జరుగుతుందని తెలిపారు ప్రజల నుండి తడి పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని 120 మైక్రాన్ల కంటే తక్కువ మందంగాల ప్లాస్టిక్ నిషేధం పై ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని షాప్ యజమానులు ప్లాస్టిక్ కవర్ వాడరాదని జ్యూట్ బ్యాగులు వాడాలని పారిశుధ్యం పరిశుభ్రత స్వచ్ఛత కోసం మా సిబ్బంది నిరంతరం కృషి చేస్తున్నారు క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నాము పురపాలిక ద్వారా మేము అందిస్తున్న సేవలపై ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు స్వచ్ఛ



సర్వేక్షన్ 2024 సర్వే ప్రారంభమైంది ప్రజలందరూ మెట్పల్లి మున్సిపాలిటీ చేసే పారిశుద్ధ్య పనులను ఫీడ్ బ్యాక్ అనగా మీ మొబైల్ ఫోన్ నుండి క్యూఆర్ కోడ్ ఉపయోగించి అభిప్రాయము తెలియజేయగలరు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ రత్నాకర్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ అశోక్ వి నరేష్ ఆర్పి లావణ్య పట్టణ ప్రజలు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయం :కలెక్టర్

భూపాలపల్లి రూరల్, మార్చి 05, ప్రభాతవార్త:

జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా అవసరం అని, టీ.ఎస్.జె.యూ జర్నలిస్టులకు ప్రమాద బీమా అందించడం అభినందనీయమని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీ.ఎస్.జె.యు) ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా జర్నలిస్టులకు వ్యక్తిగత ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం నారగౌని ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్, ఎన్ యుజె(ఐ)జాతీయ కార్యదర్శి మెరుగు చంద్రమోహన్ ఆధ్వర్యంలో టీఎస్ జెయు జిల్లా కమిటీ సభ్యులు కలసి జర్నలిస్టుల దాడులకు సంబంధించిన కమిటీని పునరుద్ధరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ జర్నలిస్టులకు టీ.ఎస్.జె.యు ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యక్తిగత ప్రమాద బీమా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. విధి నిర్వహణలో రాత్రింబవళ్లు అనే తేడా లేకుండా వార్తా సేకరణలో భాగంగా ఎంతో మంది జర్నలిస్టులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. అలాంటి సమయంలో వీరికి ప్రమాద బీమా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. టీఎస్ జె యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ప్రభుత్వ కల్పించే సంక్షేమ పథకాల్లో జర్నలిస్టులకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని కోరారు. హెల్త్ కార్డులు అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో పని చేసే విధంగా చొరవ తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎడ్ల సంతోష్, జిల్లా ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, జిల్లా ఉపాధ్యక్షులు, గట్టు రవీందర్, సంయుక్త కార్యదర్శులు పల్నాటి రాజు, కడపాక రవి, కోశాధికారి గా సంగెమ్ శేఖర్, ఆర్గనైజ్ సెక్రెటరీ మారేపల్లి చంద్రమోళి, బొల్లపెల్లి. జగన్, ఈసి సభ్యుడు కె. దేవేందర్ మీడియా ఇంచార్జి కార్యాకరి సతీష్.. తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల విద్యార్థులకు బాగులు పంపిణి చేసిన దాతలు

పర్వతగిరి, మార్చి 5, ప్రభాతవార్త

పర్వతగిరి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఆరు నుండి ఎనిమిదో తరగతి చదివే 150మంది విద్యార్థులకు ప్రభుత్వ ఉపాధ్యాయులు చందా శోభారాణి- రమేష్ దంపతులు 80వేల రూపాయల విలువ చేసే స్కూల్ బ్యాగులను ఉచితంగా పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి జి.లింగారెడ్డి మాట్లాడుతూ దానగుణం కలవారు నిజమైన ధనవంతులని శోభారాణి మా పర్వతగిరి పాఠశాలను, పేద పిల్లలకు స్కూల్ బ్యాగులు ఉచితంగా అందించడం అభినందనీయమన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాక రమేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించడానికి సమాజంలోని సంపన్నులు ముందుకు రావాలని కోరారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం వెంకటరమణారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు ఏ.మనోహర్, డా.ఎం. భాస్కర్, డి.రాధకృష్ణకుమారి, ఏ.తిరుపతి, వీ.పరుశురాములు, పీ.అనిల్‌కుమార్, డా.ఎం.రాజ్యలక్ష్మి, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి వార్త



## అటవీ భూములు ఆక్రమిస్తే చర్యలు తప్పవు

### ఆత్మకూర్ లో అటవీ భూమిని చదును చేసిన వ్యక్తిపై కేసు

### అటవీ శాఖ రేంజ్ అధికారి షౌకత్ అలీ

మెట్ పల్లి, ప్రభాతవార్త:



అటవీశాఖ పరిధిలోని భూముల ఆక్రమణకు ప్రయత్నిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని మెట్పల్లి ఫారెస్టు రేంజ్ అధికారి షౌకత్ అలీ అన్నారు. మెట్ పల్లి మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో ఎల్లమ్మ కుంట ప్రాంతంలో అటవీ భూమిని చదును చేసి, ఆక్రమణకు యత్నించిన రాము అనే వ్యక్తి పై బుధవారం కేసు నమోదు చేసి, కోర్టులో హాజరు పరచినట్లు ఫారెస్ట్ రేంజ్ అధికారి షౌకత్ అలీ తెలిపారు. ఎల్లమ్మకుంట ప్రాంతంలో గత రెండు రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు భూమిని చదును చేయగా.. ఇరిగేషన్ అధికారులు, అటవీశాఖ అధికారులతో కలిసి బుధవారం సర్వే నిర్వహించి, ఎఫ్ టి ఎల్ పరిధిలో లేదని, అటవీశాఖ పరిధిలో ఉందని తెలిపారు. దీంతో అటవీశాఖ అధికారులు భూమి చదును చేసిన వ్యకిని గుర్తించి, సుమారు 8 గుంటలు చదును చేశాడని అటవీశాఖ అధికారులు తెలిపారు.

## కట్టుదిట్టమైన భద్రత మధ్య మొదలైన ఇంటర్ పరీక్షలు

చందుర్తి మార్చి 5 ప్రభాతవార్త:



చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షలు కట్టుదిట్టమైన భద్రత మధ్య బుధవారం మొదలైయ్యాయి. తొలి రోజున విద్యార్థులు ప్రకంటించి నసమయానికి ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. మొదటి రోజు పరీక్షలకు ఇద్దరు విద్యార్థులు గార్హాజర్ అయ్యారు, 130 మంది విద్యార్థులకు 128 మంది హాజరయ్యారు, విద్యార్థులకు క్షుణ్ణంగా తనిఖీ చేసి పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు, సీసీ కెమెరాల పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహించారు, ఏ లాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష కేంద్రం ఆవరణంలో 144 సెక్షన్ విధించారు, మొదటి రోజు పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు పరీక్షల చీఫ్ సూపరిండెంట్ కృష్ణాకర్ తెలిపారు.

## 100 ఫీట్ల రోడ్డుకు మార్కింగ్

### త్వరలో ప్రారంభం కానున్న పనులు

గణపురం మార్చి 5 ప్రభాతవార్త



మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులకు ఆర్ అండ్ బి అధికారులు శ్రీకారం చుట్టారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారికి ఇరువైపులా 50 ఫీట్ల వెడల్పుతో మార్కింగ్ చేశారు. ఆర్ అండ్ బి ఏఈ నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో కొలతలు పూర్తి చేశారు. సుమారు 18 కోట్లతో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయి. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు ఎఈ నవీన్ రెడ్డి తెలిపారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శి ఉమ్మల్ల విజేందర్ తదితర సిబ్బంది ఉన్నారు.

# ప్రతి జిల్లాకు మున్నూరు కాపు బాల బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలి

**- వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనుకు మంత్రి పదవి ఇవ్వాలి**

**- మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడు బొప్ప దేవయ్య**

సిరిసిల్ల టౌన్ ప్రభాత వార్త:

ప్రతి జిల్లాలో మున్నూరు కాపు బాలయ్య బాలికల వసతి గృహాలను ఏర్పాటు చేయాలని మున్నూరు కాపు రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు బొప్పా దేవయ్య అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బుధవారం మున్నూరు కాపు విస్తృతస్థాయి సమావేశంలో జిల్లా అధ్యక్షుడు దేవయ్య మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి క్యాబినెట్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు. గతంలో మున్నూరు కాపు నుండి 8 మంది ఎమ్మెల్యే ఉండేవారని ఇప్పుడు కనీసం ఇద్దరు మాత్రమే ఉన్నారని అన్నారు. మున్నూరు కాపు రాజకీయంగా ఎదగాలని రాబోయే జెడ్పిటిసి ,ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికలలో విజయకేతనం ఎగుర వేయాలి అన్నారు. మున్నూరు కార్పొరేషన్



ఏర్పాటు చేసి మున్నూరు కాపు అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కొండ దేవయ్య, గడ్డం నరసయ్య, అగ్గి రాములు, కల్లూరి రాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిరిసిల్ల వార్త

## యువతి వివాహానికి టేకు మంచాల వితరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని గజభింకార్ పద్మ కిషన్ కూతురు సంతోషా మనోజ్ వివాహానికి బిటిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తిరుపతి రెడ్డి బుధవారం టేకు మంచాలు అందించారు. పది వేల రూపాయల విలువ చేసే వస్తువులను అందించారు. ఈ కార్యక్రమములో ఫౌండేషన్ ప్రతినిధులు బం దారి రాజు , బొంగోని అనిల్, పర్స ఐలయ్య , ఎర్రోజు బ్రహ్మం, గజ్జల శ్రీనివాస్, బొంగోని శ్రీనివాస్, నాగార్జున,రాములు పాల్గొన్నారు.

# థైరాయిడ్‌పై విద్యార్థులకు అవగాహన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారము థైరాయిడ్ పై విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి అధ్యక్షతన ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో అయోడిన్ లోపం ద్వారా కలిగే అనర్థాలను వివరించారు. యుక్తవయస్సు మహిళలు పిల్లల్లో మందబుద్ధి, శరీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని వివరించారు. అందుకు నివారణగా విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం తీసుకోవాలని కళాజాత బృందం ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ సంస్థ మండల కోఆర్డినేటర్ రాజశేఖర్, బాబు, కోఆర్డినేటర్ రాజశేఖర్,బాబు, సంగీత, లక్ష్మణ్, రమ్య, తిరుపతి, ఓంకార్ లతోపాటు కళాజాత బృందం కళాశాల కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ప్రభాకర్, అధ్యాపకులు ధర్మపురి, బిక్షమయ్యలతో పాటు పలువురు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతిమ యాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్

ముస్తాబాద్, మార్చి 05 ప్రభాతవార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన ముత్యాల శ్రీసాయి చరణ్ ప్రమాదవశాత్తు మరణించగా బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ గారు వారి భౌతికాయానికి నివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు... వారి అంతిమయాత్రలో పాల్గొన్నారు..చిన్న వయసులోనే వారు మరణించడం బాధాకరమని వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు..

## పెద్ద కాలువను సందర్శించిన బిజెపి నాయకులు

గంభీరావుపేట,ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని సింగసముద్రం కు వెళ్లే పెద్ద కాలువను బుధవారము బిజెపి నాయకులు సందర్శించారు. జిల్లా బిజెపి అధ్యక్షులు రెడ్డబోయిన గోపి రైతులతో కలిసి కాల్వ కింద దాదాపు 1500 ఎకరాల పంట పొలాలు నీళ్ల రాక ఎండిపోయే దశకు చేరుకున్నాయని రైతులు ఆందోళన చెంది పలుసార్లు విన్నవించగా రైతులతో కలిసి కాలువను సందర్శించారు. కనీసం రెండు రోజులకు ఒక్కసారైనా కాల్వకు నీరు విడుదల చేయాలని అధికారులకు విన్నవించగా అందుకు అధికారులు సానుకూలంగా స్పందించారు. నీరు విడుదల చేయని పక్షంలో రైతులకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లే అవకాశం ఉందని, రైతులకు నష్టం జరిగిన పక్షంలో బిజెపి పక్షాన ఊరుకునేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతుల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, కిసాన్ మోర్చా అధ్యక్షులు రమేష్, విగ్నేష్ గౌడ్ శ్రీనివాస్ గౌడ్, స్వామి లతోపాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల సంబరాలు

గంభీరావుపేట,ప్రభాతవార్త:



బిజెపి గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా చిన్న మెయిల్ అంజి రెడ్డి ఘన విజయం సాధించడానికి హర్షిస్తూ బుధవారం రాత్రి బీజేపీ నాయకులు సంబరాలు జరిపారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని అమరవీరుల స్తూపం ప్రధాన రహదారిలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు గంట అశోక్ ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా అంజిరెడ్డి విజయం సాధించడం శుభసూచికమన్నారు. విజయాన్ని హర్షిస్తూ పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. ఓటు వేసి గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రైతు నిరాహార దీక్షకు బిజెపి జిల్లా అధ్యక్షుని సంఘీభావం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

సాగు నీరందించాలని రైతులు రెండు రోజులుగా చేస్తున్న నిరాహారదీక్ష కు జిల్లా బిజెపి అధ్యక్షుడు రెడ్డవేని గోపి బుధవారం సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రంగనాయక సాగర్ నుండి చేపట్టిన కాలువ పనులు దాదాపు చివరి దశకు చేరుకున్నాయని పేర్కొన్నారు. రెండు కిలోమీటర్ల కాలువ పూర్తి చేస్తే దాదాపు 9 వేల ఎకరాలకు సాగు నీరు అందించవచ్చన్నారు. కాలువ ద్వారా పెద్దలింగాపూర్, రామోజీపేట,దాచారం ,చిక్కుడు వానిపల్లె, చిన్న లింగాపూర్, బస్వాపూర్, బద్దెనపెల్లి, బాలమల్లుపల్లె, తాడూరు గ్రామాల రైతులకు సాగు నీరు అందిస్తే భూములు సస్యశ్యామలం అవుతాయన్నారు. గత రెండు రోజులుగా ఆయా గ్రామాల రైతులు నిరాహారదీక్ష చేపట్టిన స్థానిక ఎమ్మెల్యే సత్యనారాయణ స్పందించకపోవడం బాధాకరమన్నారు . ప్రభుత్వం వెంటనే స్పందించి కాలువ పనులు పూర్తి చేసి నీరందిస్తే రైతులు వేసిన పంటలను కాపాడుకుంటారని తెలిపారు. లేని పక్షంలో ఆయా గ్రామాల రైతులతో కలిసి బిజెపి నాయకులు కార్యాచరణ చేపడతామని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో నాయకులు రాగుల రాజిరెడ్డి, అనిల్ కుమార్, అమ్ముల అశోక్, మధు సూధన్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు .



## సూపరిటెండెంట్‌కు సమ్మె నోటీసులు ఇచ్చిన కాంటాక్ట్ కార్మికులు

భూపాలపల్లి రూరల్, మార్చి 5, ప్రభాతవార్త:

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ నవీన్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్క్ ఏజెన్సీ కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నాం మా డిమాండ్ ఈఎఫ్ ఈపీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని ఈనెల 08.03.2025 నాడు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈ నిరసన కార్యక్రమానికి అనుమతించగలరని సమ్మె నోటీసులు సూపరిండెంట్ ఇచ్చిన కాంట్రాక్ట్ కార్మికులు ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు..

## వైభవంగా వీరభద్రస్వామివారి బ్రహ్మోత్సవాలు

**-కురవి పెద్దచెరువులో త్రిశూలస్నానం**

కురవి,మార్చి5,ప్రభాతవార్త:

భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం దొంగదొపు, వసంతోత్సవం, త్రిశూలస్నానం, ఏకాంతసేవలు, నాగవెల్లి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి, అమ్మవారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా శివాలయం వద్దకు తీసుకెళ్లి పూజలు నిర్వహించారు. దొంగదొపు ఉత్సవంలో భాగంగా స్వామివారు పారువేటకు వెళ్లిన క్రమంలో అమ్మవారి ఆభరణాలను దొంగలించిన దొంగను పట్టుకొని దేహశుద్ధి చేసి సత్కరించారు. ఉత్సవమూర్తులను గ్రామ పురవీదుల గుండా విహరిస్తూ రంగులు చల్లుకుంటూ వసంతోత్సవాన్ని నిర్వహించారు. బుక్కగులాలు చల్లుకొని వసంతోత్సవం నిర్వహించుకున్న తర్వాత ఉత్సవమూర్తులను కురవి పెద్దచెరువుకు తీసుకెళ్లి పూజా కార్యక్రమాలు నిర్వహించి త్రిశూలస్నానం చేయించారు. స్వామివారి అమ్మవారి విగ్రహాలను ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేయించి ఆలయ మండపంలో విగ్రహాలను ఉంచి స్వామివారి ఆభరణాలు తీసుకొచ్చి పూజలు నిర్వహించి నాగవెల్లి చ ఆలయ వంశంపారంపర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్, రమేష్, శ్రీనివాసులు, విజయ్, అభిలాష్, పాల్గొన్నారు.

# ఇంటర్ పబ్లిక్ పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

బుధవారం రోజున జగిత్యాల పట్టణంలోని అల్ఫోర్స్ జూనియర్ కాలేజి,ఎస్ కె ఎన్ ఆర్ ,ఉమెన్స్ కళాశాల, శ్రీచైతన్య జూనియర్ కాలేజీ, ఎన్ఎస్వి జూనియర్ కాలేజీ లో జరుగుతున్న ఇంటర్ పబ్లిక్ పరీక్షల సెంటర్ లను పరిశీలించారు.జిల్లాలో మొత్తం విద్యార్థులు 14,450 మంది ఇంటర్ పరీక్షలు రాస్తున్నారు అని వీరి కోసం 28 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.పరీక్ష కేంద్రాల పరిసరాలు ప్రాంతాలలో బి.ఎన్.ఎస్ యాక్ట్ (144) సెక్షన్ అమలు ఉంటుందని తెలిపారు. ఒక నిమిషం ఆలస్యంనీ తాజాగా 5 నిమిషాలు సడలిస్తూ ప్రభుత్వం అనుమతి ఇచ్చిందనీ తెలిపారు. ఇంటర్ పరీక్షలు ప్రశాంతత వాతావరణంలో జరుగుతున్నాయి ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు.కలెక్టర్ వెంట, ఇంటర్మీడియట్ అధికారి



నారాయణ ఎమ్మార్, రామ్ మోహన్, పాల్గొన్నారు.

# ప్రజల మౌలిక వసతుల కోసం సీసీ రోడ్లు. సిసి రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**ఓదెల ప్రభాతవార్త:**



ఓదెల మండలంలోని పోత్కపల్లి గ్రామంలో బుధవారం ఎస్సీ సబ్ ప్లాన్ కింద రూ 18,50,000/ రూపాయల నిధులతో నూతన సీసీ రోడ్ల నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఓదెల మండలంలోని వివిధ గ్రామాలలో ప్రజల మౌలిక వసతుల కోసం సిసి రోడ్లు నిర్మాణం పనులు చేపట్టామని ఈరోజు పోత్కాపల్లి గ్రామంలో ఎస్సి సబ్ ప్లాన్ కింద 18 లక్షలు 50 వేల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి స్థానిక నాయకులతో శంకుస్థాపన చేయడం జరిగిందని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కొరకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, మాజీ వైస్ ఎంపీపీ అంబాల కొమురయ్య మాజీ సర్పంచులు డాక్టర్ రాజన్న,అంకం రమేష్ ,పడాల రాజు ,నాయకులు రెడ్డి రజినీకాంత్, వంగ శ్రీనివాస్, కంకణాల భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# మతిభ్రమించి బాతాఖానీలు కొడుతున్న బిఆర్ఎస్ నాయకులు

## - ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ - మల్కపేట రిజర్వాయర్‌ను సందర్శించిన ప్రభుత్వ విప్

**కొనరావుపేట, ప్రభాతవార్త.**



మతిభ్రమించి బిఆర్ఎస్ నాయకులు బాతాఖానీలు కొడుతున్నారని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. కొనరావుపేట మండలం మల్కపేట రిజర్వాయర్‌ను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కెటిఆర్ ఇంకా రైతులను మభ్య పెట్టాలని తాము లేకుంటే రైతులు లేరని, ఏవేవో చెబుతున్న అబూత కల్పన కథలను మానుకోవాలని హితవు పలికరు. కెటిఆర్ మాట్లాడుతూ కెసిఆర్ అంటేనే కాళేశ్వరం, కాళేశ్వరం లేకుంటే సిరిసిల్ల పరిధిలోని గిరిజన తండాలకు సాగునీరు అందిస్తుండే అని ఒక కట్టు కథ అల్లిపోయాడని అన్నారు. కెటిఆర్ 10 సంవత్సరాల పరిపాలనలో మల్కపేట రిజార్వయర్ నుంచి సిరిసిల్ల పరిధిలోని అల్మాస్పూర్ కాలువ వరకు ఒక్క గ్రామానికి అన్నా చుక్క నీరన్న తీసుకెళ్లావా అని ప్రశ్నించారు. కెటిఆర్ మంత్రిగా, ఎమ్మెల్యేగా ఉన ్న సిరిసిల్ల నియోజక వర్గంలోని ఎల్లారెడ్డిపేట ప్రాంతంలో ఒక్క ఎకరం, ఒక్క గుంటకు అయిన మల్కపేట రిజర్వాయర్ నుంచి నీరు తీసుకెళ్లావా అని ప్రశ్నించారు. మీ హయాంలో ఒక్క చుక్క నీరు కూడా ఎల్లారెడ్డిపేట ప్రాంతానికి రాలేదని అన్నారు. అన్ని వర్గాల రైతులు వచ్చి పొలాలు ఎండిపోతున్నాయని, నీరు ఇవ్వాలని కోరితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులతో మాట్లాడి గిరిజన తండా గుట్టల వరకు కాలువల ద్వారా నీరు ఇచ్చామని అన్నారు. రెండో విడత కూడా రైతులకు నీరు ఇస్తామని చెప్పారు. ఎస్ఎల్‌బిసి ప్రమాదం జరగడం వలన ఆలస్యమై అధికారులతో మాట్లాడి నీటిని విడుదల చేస్తామని చెప్పింది కెటిఆర్ చెవిలో వినపడి ఇక్కడికి వచ్చి రైతులపై ప్రేమ వలకబోస్తూ మొసలి కన్నీరు కార్చాడని అన్నారు. వర్షాకాలం పంటలో చుక్క కాళేశ్వరం నీరు వాడకుండా రైతులు 1.50వేల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడం జరిగిందని అన్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన డ్యాంలతోనే రైతులు కాళేశ్వరం నీరు చుక్క వాడకుండా పండించారని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఎల్లంపల్లి, ఎల్ఎండి, ఎంఎండి నుంచి రైతులకు నీరు అందించడం జరుగుతుందని అన్నారు. రైతులు బిఆర్ఎస్ పార్టీ వారు చేసే రాజకీయాలను గమనించాలని కోరారు.

# కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు

## జిల్లా ఆహార భద్రత అధికారి అనూష

**మెట్‌పల్లి,ప్రభాతవార్త:**





కల్తీ ఆహార పదార్థాలు విక్రయిస్తే చర్యలు తీసుకుంటామని జిల్లా ఆహార భద్రత అధికారి అనూష పేర్కొన్నారు. పట్టణంలోని రాజకలామందిర్ లేడీస్ గేట్ వద్ద అమృత మిల్క్ సెంటర్,పాత బస్టాండ్ సమీపంలో గోవు ప్రకృతి శాల దుకాణాలను జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి, పలు ఆహార పదార్థాలు సీజ్ చేసినట్లు తెలిపారు. కల్తీ నెయ్యి ,పదార్థాలపై తయారీ,వాలిడిటి తేదీ లు ముద్రించక పోగా, అన్నిరకాల పచ్చళ్ళు వీటిని తయారు చేయడానికి ఉపయోగిస్తున్న కల్తీ పదార్థాలను సీజ్ చేశారు.మిగత కొన్ని పదార్థాలను మున్సిపల్ చెత్త వాహనంలో డంపింగ్ యార్డ్ కు తరలించారు. ప్రజలు ఆహార పదార్థాలను ఎక్స్పైరీ తేదీ గమనించిన తర్వాతనే కొనుగోలు చేయాలని సూచించారు. మరొక్కసారి కల్తీ ఆహార పదార్థాలు అమ్మకాలు నిర్వహించినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని అనూష హెచ్చరించారు.

# భక్తులకు సౌకర్యం కోసం తగిన చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**ధర్మపురి ప్రభాతవార్త:**

ధర్మపురి క్షేత్రంలో త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో రావడం జరుగుతుందని , భక్తుల సౌకర్యం కోసం తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ స్థానిక అధికారులను ఆదేశించారు. ధర్మపురి క్షేత్రంలో ఈనెల 10 నుండి 22 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనుండగా, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గోదావరి తీరంలో చలువ పందిళ్లతోపాటు విద్యుత్



దీపాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే మహిళలకు దుస్తులు మార్చుకునేందుకు తాత్కాలిక గదులను ఏర్పాటు చేయాలని, భక్తులకు సరిపడే విధంగా మొబైల్ టైలెట్స్ ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రస్తుత సంవత్సరం స్వామివారి కళ్యాణం శ్రీ మతానికి చెందిన స్థలంలో నిర్వహించనుండగా అట్టి స్థలాన్ని సందర్శించి ఏర్పాటను పరిశీలించారు. అనంతరం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పలు రికార్డులను పరిశీలించారు. ఎల్లారీస్ కోసం దరఖాస్తు లకు సంబంధించి వివరాలను అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఇంటి పన్నులు, నల్లా బిల్లులు 100 వసూల్ అయ్యేవిధంగా అధికారులు, సిబ్బంది చర్యలు తీసుకోవాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట దేవస్థానం ఈవో శ్రీనివాస్, డి పి ఓ మదన్మోహన్, ఇరిగేషన్ అధికారి నారాయణ, నీటి పారుదల అధికారి శేఖర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఎంపీడీవో రవీందర్, డిప్యూటీ తహాసిల్దార్ సుమన్ ఉన్నారు

# నైపుణ్య శిక్షణ కోర్సులను సద్వినియోగం చేసుకోవాలి

## మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు

**ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :**

మండలంలోని అమ్మక్కపేట్ గ్రామ శివారులో గల టాటా స్ట్రైవ్ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో బ్యాంకింగ్, సోలార్, ఏసి టెక్నీషియన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు రాయికల్ మండలంలోని చిన్న జీయర్ స్వామి ట్రస్టు భవనంలో జిఎంఆర్ వరలక్ష్మి పౌండేషన్ ఆధ్వర్యంలో ఉపాధి శిక్షణ కోర్సులు అయిన హోమ్ ఎయిడ్ హెల్త్ నర్సింగ్, ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్, టైలరింగ్, బ్యూటిషన్ కోర్సుల్లో శిక్షణ పూర్తి చేసుకున్న నిరుద్యోగ యువతి, యువకులకు బుధవార మహారాష్ట్ర మాజీ గవర్నర్ చెన్నమనేని విద్యాసాగర్ రావు చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు. ప్రస్తుతం పలు కోర్సుల్లో ఉపాధి శిక్షణ పొందుతున్న యువతతో ముచ్చటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ .కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి మండలంలో యువత కోసం నైపుణ్య అభివృద్ధి శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేయాలని, కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీకి సంబంధించిన సంస్థలు ముందుకు వచ్చి ఎంతో మంది పేద యువతకు వృత్తి విద్యా కోర్సుల్లో నైపుణ్యతను పెంచి, ఉద్యోగ అవకాశాలు అందించాలని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతను కలిగి ఉండాలని అన్నారు. గిరిజన గ్రామాలకు చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు నైపుణ్య కేంద్రాలు కల్పించే శిక్షణను అందిపుచ్చుకొని అభివృద్ధిని సాధించాలన్నారు. టాటా స్ట్రైవ్ ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్ కుమార్, వేణుగోపాల్ రెడ్డి, సతీష్ కుమార్, రాజశేఖర్, జిఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ ప్రోగ్రాం అధికారి మొయ్య మహేష్, ప్రతిమ ఫౌండేషన్ మార్కెటింగ్ మేనేజర్ కౌశిక్, ఫౌండేషన్ మేనేజర్ వంగ గీతారెడ్డి, చిన్న జీయర్ స్వామి ట్రస్ట్ ఇన్చార్జి ఏఎం రాజు రెడ్డి, ఫౌండేషన్ ప్రతినిధులు రాజారెడ్డి, రఘుపతి, శ్యామల, విజయ తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త

## గట్టుదుద్దెనపల్లి లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

మానకొండూరు, ప్రభాతవార్త :

మండల పరిధిలోని గట్టుదుద్దెనపల్లి గ్రామంలో లబ్ధిదారులకు మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బుధవారం చెక్కులను



గ్రామ కాంగ్రెస్ నేతలు అందజేశారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచిన ఆర్థికంగా ఆదుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు లబ్ధిదారులు రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనకం కుమార్, మాజీ సర్పంచ్ పెంచాల రాజయ్య, మాజీ ఎంపిటిసి ఆకుల నర్సింహారావు, పాంఢ్రా లకనక రాజేశం,ఆకుల బాపూరావు, బాకారం సమ్మయ్య, కిన్నెర శ్రీనివాస్, పాంఢ్రాల శ్రీను, రమేష్,అశోక్ ,లింగం, రాజకుమార్, సమ్మయ్య,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోరెం ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం పరిశీలన

బోయినిపల్లి, ప్రభాత వార్త:

బోయినిపల్లి మండలం కోరెం గ్రామంలో బుధవారం జిల్లా ఇమినైజేషన్



అధికారి డాక్టర్ సంపత్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలింతలకు, పిల్లలకు జరుగుచున్న ఇమినైజేషన్ సెషన్ కేంద్రాన్ని పరిశీలించి ఏఎన్ఎం శ్యామల, ఆశా వర్కర్లకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా చిన్నపిల్లల తల్లిదండ్రులతో మాట్లాడి సరైన సమయంలో పిల్లలకు వ్యాక్సిన్ వేయించుకోవాలని సూచించారు.

## పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలు దగ్ధం...

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో ఖాళీ స్థలంలో పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను తగులబెట్టిన వ్యక్తిపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని అదే గ్రామానికి చెందిన ముక్కెర పవన్ కళ్యాణ్ ఫిర్యాదు చేశారు. బాధితుడు ఫిర్యాదు మేరకు పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనాలను మంగళవారం సాయంత్రం సుమారు 9 గంటల 30 నిమిషాల ప్రాంతంలో నేరెళ్ల వెంకన్న ఇంటి పరిసర ప్రాంతంలో పార్కింగ్ చేసిన వాహనాలను పెట్రోల్ పోసి నిప్పు అంటించి పారిపోయినట్లు బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సిఐ వరగంటి రవి తెలిపారు. ఈ ఘటనలో ఐదు ద్విచక్ర వాహనాలు కాలిపోయాయని సిఐ తెలిపారు



## మూడవ రోజు కొనసాగుతున్న గ్రామ దేవతల ప్రతిష్టాపన ఉత్సవాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం బేతిగల్ గ్రామంలో బుధవారం మూడవ రోజు భూలక్ష్మి – మహాలక్ష్మి, బొడ్రాయి, పోచమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. అర్చకులు నరసింహచార్యుల ఆధ్వర్యంలో ఉదయం శాంతి పాఠం, అహహిత, దేవత కుంభ ఆరాధన, అహహిత దేవత వాహనం, పోచమ్మ ఆలయంలో వస్తు పూజ, బలిహారణ పూజ చేశారు. సాయంత్రం 6 గంటలకు అవాహిత కుంభ ఆరాధన, దేవతా హోవనం, శ్రీ చక్ర సహిత కుంకుమ పూజ, గుమ్మడి కాయ పూజ, ధన, ధాన్య పూలపుష్ప శయ్యాధివానం పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు అందరు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయండి

**-- తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు**

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

ఆదివాసి ఎరుకల పేద విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం విద్యకు దూరం చేస్తుందని, అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయాలని తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లోకిని రాజు ఆరోపించారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కూతాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శంకరపట్నం మండల కేంద్రంలో వరంగల్, ములుగు, జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు మాట్లాడుతూ తెలంగాణ వ్యాప్తంగా ఆదివాసి



ఎరుకల విద్యార్థి విద్యార్థులు, ఇతర గిరిజన విద్యార్థుల తల్లిదండ్రులు పడుతున్న బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. తమ పిల్లల భవిష్యత్తు కోసం విదేశీ విద్యను అభ్యసించడానికి తల్లిదండ్రులు అప్పులు చేసి విదేశాలకు పంపిస్తే, ఇంత వరకు కూడా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ సకాలంలో విడుదల చేయకపోవడం వలన తల్లిదండ్రులు ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్ అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని ఆరోపించారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆదివాసి గిరిజన పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం ఆదివాసి గిరిజన విద్యార్థులు, తల్లిదండ్రులు పడుతున్న బాధలను, కష్టాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్స్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి నిధులను విడుదల చేయించు కుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు, కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ కోనేటి రాజు, కరీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రేవెల్లి రాజలింగం, జిల్లా ఉపాధ్యక్షులు బండి సమ్మయ్య, కుతాడి కుమారస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుతాడి తిరుపతి, జిల్లా కోశాధికారి మానుపాటి మల్లేశం, రాష్ట్ర ఉపాధ్యక్షులు వరంగల్ జిల్లా అధ్యక్షులు కేతిరి రాజశేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓని సదానందం, పాలకుర్తి నారాయణ, హన్మకొండ జిల్లా అధ్యక్షులు లోకిని సమ్మయ్య, ప్రధాన కార్యదర్శి మానుపాటి రమేష్, కరీంనగర్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు కేతిరి సుభాష్, యూత్ అధ్యక్షులు అంగడి ప్రశాంత్, జిల్లా ఉపాధ్యక్షులు దుగ్యాల రాము, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు అంగడి కుమార్, పెద్దపల్లి పట్టణం అధ్యక్షులు మానుపాటి ఎల్లయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు దుగ్యాల బాపు, ప్రధాన కార్యదర్శి లోకి రవి, ములుగు జిల్లా అధ్యక్షులు కేతిరి బిక్షపతి, ప్రధాన కార్యదర్శి పల్లకొండ భాస్కర్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చెక్కు అందజేత

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తోటి ఫోటోగ్రాఫర్ సభ్యుడు చల్లూరు గ్రామానికి చెందిన వేల్పుల రాజు ఇటీవలే అనారోగ్యంతో మరణించారు. ఫోటోగ్రఫి కుటుంబ భరోసా 119 సహాయం కింద ఒక లక్ష ఆరవై వేల(1,60,000) రూపాయలను చెక్కును అతని భార్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వీణవంక మండల ఫోటోగ్రఫీ అధ్యక్షులు సంగే మోహన్, ప్రధాన కార్యదర్శి కళ్యాణం రాజు, కుటుంబ భరోసా ఇంచార్జ్ కర్రె నాని యాదవ్, తెలంగాణ రాష్ట్ర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం సలహాదారు మహిమల కేదార్ రెడ్డి, తెలంగాణ ఫోటో, వీడియో గ్రాఫర్ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి లాడే రవి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా, వరంగల్ జిల్లా కుటుంబ భరోసా ఇంచార్జ్ భూపతి సూరి బాబు, శ్రీనివాస్, రమేష్, భాస్కర్, సంతోష్, రమేష్, దయ, శ్రీనివాస్, రాజేష్, సుమన్, దిలీప్, ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ లు పాల్గొన్నారు.

## ఆర్చరిలో సెయింట్ జార్జ్ విద్యార్థిని ప్రతిభ

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:

కరీంనగర్ లోని అంబేద్కర్ స్టేడియంలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ కొల్లూరు,




హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో జాతీయస్థాయి ఆర్చరి పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల విద్యార్థిని వి.విన్మయి (5వ తరగతి) ఆర్చరీ పోటీలలో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపికైందని స్కూల్ ఛైర్మెన్ బుధవారం తెలిపారు. ఛైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థినిని, కోచ్ అభిషేక్ తో పాటు తల్లిదండ్రులని అభినందించారు.

## ఉపాధిహామీ పని ప్రదేశాన్ని సందర్శించిన కార్మిక సంఘం నాయకుడు

శంకరపట్నం, ప్రభాతవా

క్తరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం అందాలపల్లి గ్రామంలోని ఉపాధి హామీ పని ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వడ్ల రాజు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,కార్మికుల సమస్యలను ఉపాధి హామీ పని చేస్తున్న కార్మికులకు 200 రోజులు పని దినాలు, రోజు కూలి 600 రూపాయలు కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. పని ప్రదేశాలలో తాగునీటి సౌకర్యం, మెడికల్ కిట్



వంటి సదుపాయాలు కల్పించాలని కోరారు. మండల కేంద్రంలోని అన్ని గ్రామాలలో పని కల్పించాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

## బిజెపి ఎమ్మెల్సీ గా అంజిరెడ్డి విజయం పట్ల హర్షం వ్యక్తం..

**బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి..**

మానకొండూర్, ప్రభాతవార్త:

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి ఎమ్మెల్సీగా చిన్న మైల్ అంజిరెడ్డి గెలుపొందడం పట్ల మానకొండూర్ బిజెపి మండల అధ్యక్షుడు కంది రాజిరెడ్డి హర్షం వ్యక్తం బుధవారం చేశారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ పట్టభద్రుల ఎన్నికల్లో బిజెపి పార్టీ కి పట్టభద్రులు మద్దతు పలికి అంజిరెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం బిజెపి పార్టీతోనే సాధ్యమన్నారు. అంజిరెడ్డి గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు



నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్సీగా అంజిరెడ్డి ఘన విజయం పట్ల నేడు (గురువారం) మానకొండూరు మండల కేంద్రంలో విజయోత్సవ ర్యాలీ మండల బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల కార్యకర్తలు నాయకులు బిజెపి పార్టీ అభిమానులు విజయోత్సవ ర్యాలీలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాజిరెడ్డి పిలుపునిచ్చారు.

# కష్టపడి పనిచేద్దాం.. గులాబి జెండా ఎగురేద్దాం.. ఎమ్మెల్యే కౌశిక్

**నాయకులను, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటా..**

*జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో అసెంబ్లీ సాధారణ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలకు ప్రజలు మోసపోయి, సంవత్సర కాలంగా లోలోపల మనోవేదనకు గురవుతున్నారని, నాడు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రజల వెంట నడిచి, వారి కష్టాలలో పాలు పంచుకుందామని, మరో మారు గులాబి జెండాను ఎగురేద్దామని కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. బుధవారం ఇల్లందకుంట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాలుగు గంటల పాటు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేతలు మాజీ జెడ్పిచైర్‌పర్సన్ కనుమల్ల విజయ, చొక్క రంజీత్ కుమార్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, సరిగొమ్ముల వెంకటేష్‌తో పాటు అనేక మంది హజరైయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రేపు రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని, అందరం కలిసికట్టుగా పనిచేసి హుజురాబాద్ నియోజకవర్గంలో వార్డు మెంబర్ మొదలుకుని, పార్లమెంట్ సభ్యుని వరకు మరోసారి బిఆర్ఎస్ జెండా ఎగురేద్దామని నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో, అన్ని విధాల పూర్తి స్థాయిలో విఫలమయ్యారని ఆయన ఎద్దేవ చేసారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం పూర్తికాకముందే ప్రజలలోని అన్ని వర్గాల నుండి తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఎమ్మెల్యే అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ఎప్పటికప్పుడు, ఎక్కడికక్కడా.. గ్రామస్థాయి నుండి రాష్ట్ర రాజధాని వరకు నిలదీయాలని కౌశిక్‌రెడ్డి అన్నారు. ఇచ్చిన హామీలన్ని నేరవేర్చేవరకు కాంగ్రెస్ నాయకులను ప్రజక్షేత్రంలో ఎక్కడికక్కడ ఎండకట్టాలని ఆయన సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారని, కేసిఆర్ లేని లోటు రాష్ట్ర ప్రజలు గుర్తించారని, ఇప్పుడు ఆయన అవసరం ఈ రాష్ట్రానికి ఉందని, ప్రజలు భావిస్తున్నారని, మరోసారి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు ముక్తకంఠంతో కోరుకుంటున్నారని, అశేశంగా హజరైన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీకి పూర్తి స్థాయిలో ఆధారణ ఉందని కౌశిక్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆరుగ్యారెంటీల అమలు కోసం, ప్రజలతో కలిసి వారి గొంతుకలతో మమేకమవ్వాలని పిలుపునిచ్చారు. కొద్ది రోజుల్లో రానున్న సర్పంచ్ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీ, ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలు జరగనున్నాయని, కలిసికట్టుగా ఉండి, కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తెల్చిచెప్పారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై నిలదీస్తున్న బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులపై అక్రమ కేసులు పెడుతున్నారని, ప్రజాప్రతినిధులను అక్రమంగా అరెస్టు చేసినప్పుడు నియోజకవర్గంలో బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి హామీ ఇచ్చారు. నాయకులను, కార్యకర్తలను కంటికిరెప్పలా కాపాడుకుంటానన్నారు. మార్చి 10వ తేది వరకు గ్రామాలలో, పార్టీకి సంబంధించిన వివిధ కమిటీలను వేయాలన్నారు. ఎమ్మెల్యేగా తనకు అండగా ఉండి గెలిపించినవారందరిని గెలిపించుకునే బాధ్యత తనదేనని ఆయన భరోసా ఇచ్చారు. తనకు ఓట్లు వేసిన నియోజకవర్గ ప్రజలందరికి కృతజ్ఞత తెలిపేందుకు ఏప్రిల్ నెలలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తానన్నారు. వేరు వేరుగా జరిగిన సమావేశాల్లో బిఆర్ఎస్ నేతలు పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొమురెల్లి, మూడెత్తుల కుమారస్వామిలతో పాటు ఇల్లందకుంట మండలంలోని ఇల్లందకుంట, శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగోడురామన్నపల్లి, సిరిసేడు, పాతర్లపల్లి, బోగంపాడు, మర్రివానిపల్లి, టేకుర్తి, గడ్డివానిపల్లి, చిన్నకొమిటిపల్లి, మల్లన్నపల్లి, వంతడుపుల, సీతంపేట, బూజునూర్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నేతలు పలువురు పాల్గొన్నారు.



# కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రమాద బాధితురాలి ఉన్నత విద్యకు చేయూత

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ పేద విద్యార్థి ఎలుగం భార్గవికి హెచ్‌పి ల్యాప్‌టాప్ అందజేశారు. ఆమెకు ప్రమాదం వాటిల్లి కాలికి శస్త్రచికిత్స జరగడంతో ఆమె ఆన్‌లైన్‌లో ఉన్నత విద్యను కొనసాగించడానికి వీలు కల్పించారు. కమలాపూర్ మండలం భీంపల్లి గ్రామానికి చెందిన ఎలుగం రాజు తన కుమార్తె ఎలుగం భార్గవి చిన్నతనం నుండి చదువులో అత్యంత ప్రతిభను కనపరిచి మోడల్ స్కూల్‌లో అత్యధిక మార్కులతో బాసర ట్రిబుల్ ఐటి లో ఫ్రీ సీటును పొందిన భార్గవి మెకానికల్ ఇంజనీర్ పూర్తి చేసింది. ఆమె ఈ నెల 2 వ తేదిన గేట్ పరీక్ష రాయాల్సి ఉండగా అనుకోకుండా రోడ్డు ప్రమాదం జరిగి కాలు విరగడంతో ఆపరేషన్ చేసి రాడ్ వేశారు. దాంతో ఆమె గేట్ పరీక్ష రాయలేక పోయింది. ఆన్‌లైన్‌లో తన అధ్యయనాలను కొనసాగించాలని ఆమె సంకల్పం చేసినప్పటికి భార్గవి పరిస్థితిని చూసిన మండల పార్టీ అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ తో సహా స్థానిక బిజెపి నాయకులు, కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆమె దుస్థితికి స్పందించిన బండి సంజయ్ కుమార్ వెంటనే భార్గవికి హెచ్‌పి ల్యాప్‌టాప్‌ను అందజేసి సహృదయతను చాటుకున్నాడు. ఈ సందర్భంగా ఎలుగం రాజు, భార్గవి, వారి కుటుంబ సభ్యులు బండి సంజయ్ కుమార్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్, మండల నాయకులు భూపతి ప్రవీణ్, భీంపల్లి బూత్ అధ్యక్షులు వాసాల సత్తయ్య, సులుగూరి శ్రీనివాస్, కుర్మిండ్ల సంతోష్, ఎగ్గోజు శ్రీనివాస్, ఆకినపెల్లి రవీందర్, చింతల రంజిత్, ఎలుగం సారయ్య పాల్గొన్నారు.



# పద్మశాలి మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

*కమలాపూర్, ప్రభాత వార్త:*

బుధవారం కమలాపూర్ మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అఖిల భారత పద్మశాలి మహాసభ పోస్టర్‌ను కమలాపూర్ లో పద్మశాలి నాయకులు ఆవిష్కరించారు. కరపత్రాలను నేత, పద్మశాలి కమ్యూనిటి సభ్యులకు పంపిణీ చేశారు. ఈ సమావేశానికి పెద్ద సంఖ్యలో హాజరు కావాలని నాయకులు కోరారు. సంఘం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం, నేత పరిశ్రమను ప్రోత్సహించడం, భవిష్యత్ రాజకీయాల గురించి చర్చించడం దీని ఉద్దేశ్యమని తెలిపారు. ఈ నెల 9 న హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో నిర్వహిస్తున్న అఖిల భారత పద్మశాలి మహాసభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బచ్చు ఆనందం చేనేత కార్మికులకు, పద్మశాలి కులస్తులకు పిలుపునిచ్చారు. అనంతరం కమ్యూనిటి హాల్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో సిఏ పరీక్షల్లో ఆల్ ఇండియా 35వ ర్యాంకు సాధించిన పద్మశాలి ముద్దుబిడ్డ చేరాల సిరి సహస్రను పద్మశాలి కుల పెద్దలు ఘనంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తవుటం ఝాన్సీ రాణి రవీందర్, అఖిల భారత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి వైద్యం రాజగోపాల్, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు పోరండ్ల కృష్ణ ప్రసాద్, మండల అధ్యక్షులు బొప్ప శివ శంకర్, జిల్లా మీడియా కో ఆర్డినేటర్ పులికంటి రాజేందర్, ఉపాధ్యక్షులు వెంగళ వేణుగోపాల్, మెండు రమేష్, దాసి శంకరయ్య, ఆడెపు శ్రీకాంత్, నాసని రాజు, ఆడెపు విజయ, బైరి సహదేవ్, పద్మశాలి కుల బాంధవులు పాల్గొన్నారు.






# ఉప్పల్ గ్రామ అభివృద్ధికి రూ. 30 లక్షల మంజూరు

**-- సిసి రోడ్డు నిర్మాణం కోసం భూమి పూజ**

*కమలాపూర్, ప్రభాత వార్త:*

కమలాపూర్ మండలంలోని ఉప్పల్ గ్రామ పంచాయతీ గ్రామ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 30 లక్షలు మంజూరు అవడంతో పార్లమెంటు సభ్యుడు బండి సంజయ్ కుమార్ చేసిన ప్రయత్నాలకు కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు, బిజెపి నాయకులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు. బిజెపి మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ... గ్రామాల అభివృద్ధి ద్వారానే దేశ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వ హయాంలో గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టి భారీ నిధులు కేటాయిస్తున్నారని అన్నారు. అలాగే బండి సంజయ్ కుమార్ మండల అభివృద్ధికి మొత్తం రూ. 1.17 కోట్లు కేటాయించడం హర్షణీయమని, ఈ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు జరగనున్నాయని తెలిపారు. ఈ భూమి పూజ కార్యక్రమంలో బిజెపి నాయకులు తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపెల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ నేతలు కూడా హాజరై అభివృద్ధికి మద్దతు తెలిపారు. మారేపెల్లి నవీన్, ఎర్రబెల్లి దేవేందర్ రావు, ఎర్రబెల్లి సంపత్ రావు, ర్యాకం మొండయ్య, రాజమోళి, తోట సురేష్, చిట్టి సుందరయ్య, మెడిపెల్లి రాజు, బండి సంపత్, బండారి సుధాకర్, దండవీని శ్రీనివాస్, లచ్చన్న, పిట్టల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని కమిషనర్ కు వినతి

*హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:*

హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య కు బుధవారం ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డంపింగ్ యార్డ్ ప్రతిపాదనను రద్దు చేయాలని మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ ను హుజురాబాద్ లో నెలకొల్పుటకు ప్రభుత్వం ప్రతిపాదనలు పంపారని తెలియడంతో ఇట్టి ప్రతిపాదనలను ప్రజా సంఘాల నాయకులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ఈ డంపింగ్ యార్డ్ హుజురాబాద్ పరిసర ప్రాంతంలో ఏర్పాటు చేస్తే హుజురాబాద్ పరిసర ప్రజలు, పట్టణ ప్రజలు అస్తమా, క్యాన్సర్ పేషెంట్లుగా మారి ఇబ్బందులకు గురి అవుతారని తీవ్రంగా ఆందోళన చేశారు. కావున డంపింగ్ యార్డ్ ఏర్పాటు విరమించుకోవాలని కమిషనర్ కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు, బిసి కులగణన మండల కన్వీనర్ మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, ప్రజా సంఘాల నాయకులు, పర్యావరణ కమిటి అధ్యక్షులు ఖాలీద్ హుస్సేన్, అంబేద్కర్ జయంతి కమిటీ అధ్యక్షులు ఉప్పు శ్రీనివాస్, పూలే జయంతి కమిటి అధ్యక్షులు గడిపే రాజు, స్వేరో నెట్ వర్క్ రాష్ట్ర కన్వీనర్ కొలిపాక సమ్మయ్య, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు, మీడియా కన్వీనర్ తులసి లక్ష్మణ మూర్తి, పెండ్యాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రామగుండం ఎమ్మెల్యేను విమర్శిస్తే ఊరుకోం

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్



రాజ్‌ఠాకూర్‌ను విమర్శిస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నాయకులు కందుల సతీష్, చిట్టబోయిన రాజ్ కుమార్ యాదవ్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ ఎల్కలపల్లి గేట్ సమీపంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. పూటకో పార్టీ మార్చే కౌశిక హరికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌పై మాట్లాడే నైతిక హక్కు లేదని, నాలుక ఉంది కదా అని ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. గత ప్రభుత్వంలో బూడిద కమిషన్లు వస్తే నోరు విప్పని కౌశిక హరి ప్రస్తుతం పేద ప్రజల కోసం ఫ్రీగా బూడిద ఇస్తే ఇంత బాధ ఎందుకని, పేద ప్రజలపైన నీకు ఉన్న చిత్తశుద్ధి ఇదేనా అని ప్రశ్నించారు. కోట్లాది రూపాయలతో రామగుండం నియోజక వర్గంను ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ నడిపిస్తుంటే దాంతో ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి జీర్ణించుకోలేక అసత్యపు ఆరోపణలకు దిగుతున్నారని అన్నారు. రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

# రామగుండం స్టార్ మహిళ 2025 పోస్టర్ ఆవిష్కరణ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: గోదావరిఖనిలోని బిజెపి పార్టీ కార్యాలయంలో రామగుండం స్టార్ మహిళ 2025 కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను రామగుండం బిజెపి ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిరతంతరం కుటుంబం కోసం శ్రమించే మహిళలకు కాసేపు ఆటవిడుపు కోసం రామగుండం ప్రాంతంలో ఈ గ్రాండ్ ఈవెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 8న గోదావరిఖనిలలోని బృందావన్ గార్డెన్స్‌లో నిర్వహించే ఈ కార్యక్రమంలో మహిళలందరూ పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. గెలుపొందిన ఫైనల్ విన్నర్స్‌కి బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రథమ బహుమతిగా 10,000 రూపాయలు, ద్వితీయ బహుమతికి 5వేల రూపాయలు, తృతీయ బహుమతికి 3వేల రూపాయలు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కన్సోలేషన్ బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళలందరూ ఆహ్వానితులేనని, ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకున్న మహిళలకు మాత్రమే పోటీలో పాల్గొనే అవకాశం ఉంటుందని, సాంప్రదాయ కట్టు బొట్టుతో మహిళలు కార్యక్రమంలో మహిళలు పాల్గొనాలని కోరారు.



రిజిస్ట్రేషన్ చేసుకోదలచిన వారు 73960 09291, 9963097871, 95024 36368, సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జక్కుల పద్మ, ఊరగొండ అపర్ణ, జక్కన రాజ్యలక్ష్మి, సంపూర్ణ, సునీత, స్రవంతి, శ్వేత తదితరులు పాల్గొన్నారు.

# మొదటి రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

సుల్తానాబాద్ ప్రభాతవార్త:



మొదటి రోజు ఇంటర్ మొదటి పరీక్ష ప్రశాంతంగా మండలంలో జరిగాయి. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు 352 కు గాను 11మంది గైర్హాజు కాగా 341మంది పరీక్షలు రాశారు. గర్రెపల్లి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల పాఠశాల మరియు జూనియర్ కాలేజ్ లో 301మందికి గాను 6 గురు విద్యార్థులు గైర్హాజు కాగా 295 మంది విద్యార్థులు పరిక్షలు రాశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా సిఐ సుబ్బారెడ్డి ఆదేశాల మేరకు ఎస్సై శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సర విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగా, 278 మందికి గాను 9 మంది గైర్హాజరు అయ్యారని ప్రిన్సిపల్ విశ్వప్రసాద్ తెలిపారు.

# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి

## -ఆర్జీ 2 ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



ఈ నెల 12న సింగరేణి ఆర్జీ 2 ఏరియాలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని ఏరియా సేవా అధ్యక్షురాలు వనజా వెంకటయ్య కోరారు. బుధవారం స్థానిక సిఇఆర్ క్లబ్‌లో మహిళలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ నెల 7న ఎన్‌సిఓఎ క్లబ్‌లో సభ్యులకు ఆటల పోటీలు, సాయంత్రం జిఎం ఆఫీస్‌లో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు, ఈ నెల 8న సిఇఆర్ క్లబ్‌లో అందరూ మహిళలకు ఆటల పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 12న సిఇఆర్ క్లబ్‌లో మహిళా దినోత్సవ వేడుకలను చేపట్టడం జరుగుతుందని, మహిళలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైపిఎం శ్యామ్, స్పోర్ట్స్ సూపర్ వైజర్ నరేందర్ రెడ్డి, ఎన్‌సిఓఎ క్లబ్ సెక్రటరీ కల్పనా, సభ్యులు సృజన, సేవా కో ఆర్డినేటర్ బి.దేవారెడ్డి తదితరులున్నారు.

# సమస్య పరిష్కారానికి కృషి చేయాలని వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త:



ఈ నెల 7,8 తేదిలలో సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హైదరాబాద్‌లో జరిగే సి అండ్ ఎండి స్థాయి సమావేశంలో తమ సమస్య పరిష్కరించాలని కోరుతూ మారుపేర్లు, విజిలెన్స్ బాధితుల డిపెండెంట్‌లు గుర్తింపు సంఘం ఎఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్యకు బుధవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్‌లో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సమస్య పరిష్కారం కోసం సి అండ్ ఎండి లెవెల్ మీటింగ్‌లో యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తామని ఆయన వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం, ఆఫీస్ కార్యదర్శి తొడుపునూరి రమేశ్ కుమార్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



# మొదటి రోజు ఇంటర్ పరీక్ష ప్రశాంతం

## పరీక్షలకు 96శాతం విద్యార్థులు హాజరు

## ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

మొదటి రోజు బుధవారం జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు 5341 మంది హాజరు కావాల్సి ఉండగా, 5154 మంది హాజరు కాగా, 187 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని వివరించారు.

# ఘనంగా దుర్గామాత ఆలయ 22వ వార్షికోత్సవ వేడుకలు

## సింగరేణి డెరెక్టర్, ఆర్జీ 1 జిఎం పాల్గొని ప్రత్యేక పూజలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని 18 మెగావాట్స్ పవర్ హౌజ్ సివిల్ డిపార్ట్ మెంట్ వద్ద గల దుర్గామాత ఆలయ 22వ వార్షికోత్సవం, దుర్గాదేవి ఉత్సవ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలను బుధవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఉత్సవాలకు ముఖ్య అతిథులుగా సింగరేణి డెరెక్టర్ ఈఅండ్‌ఎం డి.సత్యనారాయణ రావు, ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ హాజరై అమ్మవారికి అభిషేకాలు, ప్రత్యేక పుజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ వారి కృప కటాక్షాలు అందరిపై ఉండాలని, ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆనందంగా ఉండాలని, కంపెనీ నిర్ధేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాధించాలని అమ్మవారిని వేడుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ రెండు రోజుల పాటు పూజా కార్యక్రమాలు జరుగుతాయని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు దాసరి వెంకటేశ్వర్ రావు, కిరణ్ బాబు, శివ నారాయణ, జితేందర్ సింగ్, కిరణ్ రాజ్ కుమార్, వర ప్రసాద్, వీరా రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, రీజియనల్ అనలిటికల్ ల్యాబోరేటరి, ఎక్స్ ప్లోరేషన్, సివిల్ డిపార్ట్ మెంట్ల ఉద్యోగులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# రామగుండం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సిపి

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



రామగుండం పోలీస్ స్టేషన్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా సిపి పోలీస్ స్టేషన్ పరిసరాలు, పోలీస్ స్టేషన్ నిర్వహణ, పోలీసుల పనితీరు, రికార్డులను పరిశీలించారు. కేసుల వివరాలు, శాంతి భద్రతల గురించి పోలీసు అధికారులను అడిగి తెలుసుకున్నారు.

# జాబ్ కార్డుతో సంబంధం లేకుండా భూమిలేని పేదలందరికీ 12 వేల రూపాయలు ఇవ్వాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్



**పెద్ద అడిశర్లపల్లి, మార్చి05 ప్రభాతవార్త:** జాబ్ కార్డు కలిగి జాతీయ గ్రామీణ ఉపాధి హామీలో పనిచేసిన కూలీలకే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ఇస్తాననన్న ప్రభుత్వ ప్రతిపాదనను విరమించుకొని భూమిలేని ప్రతి పేద కుటుంబానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కంబాలపల్లి ఆనంద్ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. బుధవారం తెలంగాణ వ్యవ సాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో పీఏ పల్లి మండల కేంద్రంలో ఉపాధి హామీ కూలీల పని ప్రదేశంలో కూలీల స్థితిగతులను తెలుసుకొని ఈ సందర్భంగా ఆనంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు భూమిలేని ప్రతి కుటుంబానికి 12 వేల రూపాయలు ఇస్తానని చెప్పి నేడు జాబు కార్డుకు, ఉపాధి హామీ పనికి లింకు పెట్టడం కరెక్ట్ కాదని అన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వం జాబు కార్డు కోసం దరఖాస్తు చేసుకుంటే జాబ్ కార్డు ఇవ్వడం లేదని గ్రామీణ ఉపాధి చట్టం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వమే దానిని అమలు చేయకపోతే ఎట్లా అని ప్రశ్నించారు. ఇప్పటికే పేదలు గతంలో ప్రభుత్వం ఇచ్చిన నిరుపేదలకు పోరంబోకు భూమిచెట్లు,పుట్టలు, గుట్టలకు సంబంధించిన భూములకు రైతు భరోసా కింద డబ్బులు ఇవ్వడంలేదని మరోపక్క భూమి ఉందనే పేరుతో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కూడా ఇవ్వడం లేదని మరి ఇలాంటి పేదల పరిస్థితి ఏమి కావాలో ప్రభుత్వమే ఆలోచన చేసి పరిష్కారం చేయాలని అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, నూతన రేషన్ కార్డులు, పెన్షన్స్ కోసం అనేకమంది దరఖాస్తు పెట్టుకొని ఎదురుచూస్తున్నారని అన్నారు. ప్రభుత్వము అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఇల్లు, ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పెన్షన్లు ఇవ్వాలని, రేషన్ షాపుల ద్వారా కూడా 14 రకాల నిత్యవసర సరుకులను అందించాలని రోజు కూలి 600 రూపాయలు కుటుంబానికి 200 రోజులు పని కల్పించి పెండింగు బిల్లును చెల్లించాలనిడిమాండ్ చేశారు. వ్యవసాయ కూలీలుగా నూటికి 70 శాతం మంది మహిళలు పనిచేస్తున్నారని వారందరికీ ప్రమాద బీమా సౌకర్యం కూడా కల్పించాలని, వ్యవసాయ కూలీలకు వైద్యం కూడా ఉచితంగా అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘము నాయకులు కావలి కృష్ణయ్య ఆర్ సత్యనారాయణ కూలీలు అవలీల హామీన బి ధనలక్ష్మి బి కొటేష్ రాంబాబు బుచ్చయ్య పాల్గొన్నారు.

# నేటి నుండి పది విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు

చౌప్పదండి ప్రభాతవార్త



పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నేటి నుండి ప్రీ ఫైనల్ పరీక్షలను ప్రభుత్వం నిర్వహిస్తుందని మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షితులు తెలిపారు చూడండి మండలం లోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో తప్పకుండా పదవ తరగతి విద్యార్థులకు ప్రీ ఫైనల్ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు ఈనెల మూడు నుండి 15వ తేదీ వరకు ఈ పరీక్షలు కొనసాగుతాయని తెలిపారు ఉపాధ్యాయులు విద్యార్థులను పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించేలా ప్రోత్సహించాలని కోరారు ప్రతి విద్యార్థి పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు అన్ని పాఠశాలలో ఈ పరీక్షలను నిర్వహించాలని కోరారు

# ప్రజలు విద్యావంతులు బిజెపిని విశ్వసిస్తున్నారు

బి జె పి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్



**చొప్పదండి ప్రభాతవార్త** ప్రజలు విద్యావంతులు బిజెపిని విశ్వసిస్తున్నారని బిజెపి మండల శాఖ అధ్యక్షులు మొగిలి మహేష్ అన్నారు ది వరకు కరీంనగర్ ఆదిలాబాద్ నిజామాబాద్ మెదక్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థులు గెలుపొందడం దీనికి నిదర్శనం అని అన్నారు కేంద్రంలో నరేంద్ర మోడీ పరిపాలన సవ్యంగా ఉందని అందుకే విద్యావంతులు ఉపాధ్యాయులు ఎమ్మెల్సీలుగా బిజెపి అభ్యర్థులను అధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు పురపాలక స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి క్షేత్రస్థాయిలో విజయ దంకమోగిస్తుందని అన్నారు అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి వస్తుందని అన్నారు ప్రజలు బిజెపిని విశ్వసిస్తున్నారని పేర్కొన్నారు ఇతర పార్టీ లుఎన్ని డబ్బులు ఖర్చు పెట్టినా ఇలాంటి ప్రలోభాలకు గురి చేయనిబిజెపి పార్టీని ప్రజలు విశ్వసించి గెలిపించాలని అన్నారు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పట్టభద్రులఎమ్మెల్సీ గా ఓటు వేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

చిట్యాల రూరల్, మార్చ్ 05, ప్రభాతవార్త :



పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఏఎన్ఎంలు హేమలత, మల్లీశ్వరి, సాయివాణి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామం లోని అంగన్వాడీ కేంద్రం 1, 2లో బుధవారం పోషణ అభియాన్ కార్య క్రమాన్ని పురస్కరించుకుని గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలు పి.లక్ష్మీ, బి. జంగమ్మ ఆధ్వర్యంలో గర్భిణిలకు పూలు, పండ్లు మొదలైనవి అందజేసి, గాజులు తొడిగి ఆశీర్వదించారు. గర్భిణీ, బాలింతలకు చిరుధాన్యాల ప్రాముఖ్యత, రక్తహీనత నివారించుట గురించి ఏఎన్ఎంలు అవగాహన కల్పించారు. పోషక లోపం ఉండకూడదనే ఉద్దేశంతో మహిళలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారు మాట్లాడుతూ చిరుధాన్యాలతో అనేక ఆరోగ్య ప్రయో జనాలు కలుగుతాయని, అంగన్వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని తీసు కోవాలని, చిరుధాన్యాలతో పోషకాలు పుష్కలంగా లభిస్తాయని, మహి ళలు, బాలింతలు, రక్తహీనత ఉన్నవారు వాటిని తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆశా కార్యకర్తలు చెరుకుపల్లి లక్ష్మీదేవమ్మ, ఆయాలు కవిత, గంజి కిష్టమ్మ బాలింతలు, గర్భిణులు, చిన్నారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన

డిండి, మార్చి 5, ప్రభాతవార్త

నల్లగొండ జిల్లా డిండి మండలంలో స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదర్శ పాఠశాల మరియు కళాశాల లో బుధవారం పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ క్రైమ్ నేరాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై రాజు హాజరై మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల బ్యాంకు ఖాతా నుండి నగదు ఖాళీ చేయడం మరియు ఫేస్ బుక్,ఇన్స్టాగ్రామ్ ఖాతా దుర్వినియోగం, న్యూడ్ కాల్స్ పట్ల అవగాహన కల్పించారు ఎవరైనా మోసానికి గురైనట్లైతే ధైర్యంగా 1930 నెంబర్ కి ఫోన్ చేసి పిర్యాదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, శ్రీలత, బిచ్చయ్య, రమా, సుశీల, రామారావు, విజయ్, వెంకటేష్, చెన్నయ్య,సోమయ్య,రవి, కృష్ణ, జ్యోతి,రుంషా, సందీప్, రమేష్, బాలకృష్ణ ,ఉపాధ్యాయులు, కానిస్టేబుల్ వెంకటేష్, వీరాస్వామి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ ఉద్యమకారుని పరామర్శించిన ప్రసన్న రాజ్

కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని మునుకుంట్లకు చెందిన తెలంగాణ ఉద్యమకారుడు గత ఏడు సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధ పడుతున్న కట్ట సైదులు విషయం తెలుసుకున్న రాష్ట్ర బిఆర్ఎస్ నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్న రాజ్ బుధవారం పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా అన్ని విధాలుగా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇటీవల మరణించిన కన్నెబోయిన మల్లమ్మ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ మాజీ అధ్యక్షులు పుట్కూరి ఏడుకొండలు, పిఎసియస్ మాజీ అధ్యక్షులు నూక సైదులు యాదవ్, జిల్లా నాయకులు. గుండాల మల్లేష్ గౌడ్, మండల నాయకులు. మేకల రమేష్, చిట్యాల రాజిరెడ్డి, తండు సోమయ్య గౌడ్, నిమ్మనగోటి శివ, వటుకురి నాగయ్య,అజయ్, బన్నీ, చీలుముల పవన్, కట్ట చందు,. పారిజాత యాదమ్మ , పూలమ్మ, సంధ్య రాణి పాల్గొన్నారు.

# మీనమ్మ మృతికి మాజీ జెడ్పిటిసి సంతాపం

కట్టంగూర్, మార్చి 5, ప్రభాతవార్త



మండలంలోని పందెనపల్లి గ్రామానికి చెందిన గద్దపాటి మీనమ్మ అనారోగ్యంతో మరణించగా బుధవారం కట్టంగూరు మాజీ జెడ్పిటిసి తరాల బలరామ్ ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహ, టిఆర్ఎస్ మండల నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, అంతటి శ్రీనివాస్, దేవరకొండ నరేష్, అంతటి నగేష్, పోగుల సాయికుమార్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ, ఆర్థిక సహాయం

చండూరు,5మార్చి,ప్రభాతవార్త :



చండూరు మున్సిపాలిటీ 10వ వార్డుకు చెందిన భూతరాజు మల్లయ్య బుధవారంఆకస్మికంగా మరణించారు.విషయం తెలుసుకున్న చండూరు మాజీ ఎంపిపి తోకల వెంకన్న మృతుని నివాసానికి చేరుకుని పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులను పరా మర్శించి తక్షణ సహాయంగా 10వేల రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట నాగిళ్ల వెంకటయ్య,సంగెపు కోటయ్య, ఐతరాజు మల్లేష్, తదితరులు ఉన్నారు.

# స్కూల్ దశ నుంచే మంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలి

### - బిజెపి రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ

వేములవాడ, ప్రభాతవార్త.

విద్యార్థులు స్కూల్ దశ నుంచే మంచి భవిష్యత్‌కు పునాదులు వేసుకోవాలని బిజెపి రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ సూచించారు. వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ వారి ఆధ్వర్యంలో సైన్స్ ఎక్స్‌పో 2025 కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర సభ్యులు ప్రతాప రామకృష్ణ, ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్,



డాక్టర్ పద్మలత హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన ఎగ్జిబిట్ల వివరాలను



వారు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## కోడుముంజలో రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ అర్బన్ మండలం కోడుముంజ గ్రామంలో రేణుక ఎల్లమ్మ జమదగ్నిలా కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు అది శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు, కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలిగా పల్లం అన్నపూర్ణ

కొనరావుపేట, ప్రభాతవార్త.



బిజెపి మహిళా మోర్చ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా కొనరావుపేట మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా బిజెపి కార్యాలయంలో బుధవారం బిజెపి జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర్ణను బిజెపి మహిళా మోర్చ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా నియమిస్తూ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. తనను మహిళా మోర్చా రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షురాలిగా తనను నియమించినందుకు సహకరించిన కేంద్ర మంత్రి బండి సంజయ్‌కు, నియమించిన జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపికి ఈ సందర్భంగా అన్నపూర్ణ కృతజ్ఞతలు తెలిపారు.

## మున్నూరు కాపు సంఘం మాజీ కోశాధికారికి ఘన సన్మానం

కొనరావుపేట, ప్రభాతవార్త.



మున్నూరు కాపు సంఘం మాజీ కోశాధికారి సాగర్ల దేవయ్యను బుధవారం సంఘ సభ్యులు ఘనంగా సన్మానించారు. మండల కేంద్రంలో గత 30 సంవత్సరాల క్రితం కుల బాంధవులను ఏకతాటిన తెచ్చేందుకు కుల సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు ఆయన ఎంతగానో శ్రమకోర్చి, అప్పటి నుంచి ఇప్పటి వరకు సంఘ అభివృద్ధి కోసం చేసిన కృషి, సేవలను అభినందిస్తూ అనారోగ్యంతో మంచం పట్టిన ఆయనను సభ్యులు ఆప్యాయంగా పలకరించి, శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం సీనియర్ నాయకులు కాసర్ల నారాయణ, లక్ష్మినారాయణ, పోశెట్టి దేవంద్రం, అంజయ్య, సాగర్ల శ్రీనివాస్, ముదాం వెంకటేష్, పోకల వెంకన్న తదితరులున్నారు.

## ప్రవేశాలకు దరఖాస్తులు సమర్పించాలి

### -జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 202526 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31 2025 నాటికి 90 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుడ్య పరీక్షలనంతరం చేయబడుతుందని అన్నారు ఆసక్తి, అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# వేములవాడ వార్త

## బాధిత కుటుంబాన్ని ఓదార్చిన ప్రభుత్వ విప్

### -అంతిమయాత్రలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది

చందుర్తి మార్చి 5 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామానికి చెందిన వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్ (లడ్డు) తండ్రి న్యాత రాజయ్య అనారోగ్యంతో మరణించగా ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్ బుధవారం బాదిత కుటుంబాన్ని పరామర్శించారు, రాజయ్య భౌతిక గాయానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు, రాజయ్య కుమారుడు నవీన్ కాంగ్రెస్ పార్టీలో కీలకంగా పనిచేస్తూ యూత్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు, నవీన్ ను ఓదార్చి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు, అనంతరం రాజయ్య అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, మాజీ జడ్పీటీసీ నాగం కుమార్, డీసీసీ ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, మాజీ ఎంపీటీసీలు పులి రేణుక సత్యం, ముస్కు పద్మ మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంతపురి బాలు కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టి నాయకులు ఏనుగుల లచ్చిరెడ్డి, బుర్ర వెంకట్ గౌడ్, ఎండి అజీమ్ సంటి ఏసుదాసు,ప్రసాద్, తీపి రెడ్డి కరుణాకర్, అన్వర్, రాజిరెడ్డి, పల్లపు ఇసాక్ మాజీ సర్పంచ్ న్యాత విజయ జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైన్స్ ఫెయిర్

కొనరావుపేట, ప్రభాతవార్త.



భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ జయంతిని పురస్కరించుకొని మార్గదర్శి విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియంలో సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పలు ఎగ్జిబిట్లను ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వర్కింగ్ మోడల్స్ ప్రాజెక్ట్‌లపై అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మండల చిరంజీవి, ప్రిన్సిపల్ వాసం చిరంజీవి, ప్రిన్సిపల్ వాసం సునీత, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ చొరవతో స్వగ్రామానికి చేరిన యువకుడు

చందుర్తి మార్చి 5 ప్రభాతవార్త:

జీవనోపాధి కోసం దుబాయ్ వెళ్లిన ఓ యువకున్ని అనారోగ్యం బారిన పడి స్వగ్రామం వచ్చేందుకు చేతిలో చిల్లి గవ్వ లేక అల్లాడుతున్నయువకున్ని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చొరవతో బుధవారం స్వగ్రామం చేరుకున్నారు వివరాల్లోకి వెళ్లితే .... చందుర్తి మండలం కట్టలింగంపే టగ్రామానికి చెందిన తీగల గంగరాజు (48) అనేయువకుడు జీవనోపాధి కోసం గత రెండు సంవత్సరాలక్రితం దుబాయ్ వెళ్లాడు. అక్కడ సక్రమంగా పని లేక చేతిలో డబ్బులు లేక పోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైయ్యాడు. దీంతో 15 రోజుల క్రితం పక్షవ్నాతరావడంతో వైద్యం చేయించుకునేందుకు డబ్బులే కరూంలోనే బందీగా ఉన్నాడు. ఈ విషయాన్ని కట్టలింగంపేట గ్రామస్థులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో వెంటనే స్పందించినప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇండియా ఎంబీసీ అధికారులతో మాట్లాడి టికెట్ ఇప్పించడంతో పాటు దుబాయ్ ఉంటున్న చందుర్తి మండలంకు చెందిన మోతే రాములు, కటకం రవిలు యువకునికి టికేట్,పాసు పోర్టు అందజేసి స్వగ్రామానికి పంపించారు. స్వగ్రామానికి చేరుకున్న యువకున్ని కుటుంబ సభ్యులు



అసుపత్రికి తరలించి వైద్యం చేయించుతున్నారు. యువకున్ని స్వగ్రామానికి వచ్చేందుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ కు కుటుంబ సభ్యులు గ్రామస్తులు



కృతజ్ఞతలు తెలిపారు.

# మా నాయకుడి పైన తప్పుడు కూతలు కుస్తే నాలుక కోస్తాం

**-పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు లహరి**

**-వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో బిఆర్ఎస్ నాయకురాలు పావని గౌడ్ పై ఫిర్యాదు**

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:
బిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన పావని గౌడ్ అనే మహిళ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురించి మరియు ప్రజా పాలన ప్రభుత్వం మీద తప్పుడు ప్రచారాలు చేస్తూ అసత్య పోస్టులు పెడుతూ ప్రజలను అయోమయాన్ని గురిచేస్తున్న ఆమెపై చర్యలు తీసుకోవాలని ఈరోజు వేములవాడ పట్టణ సిఐ కి మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట లహరి మా నాయకుడు ఆది శీనన్న పైన తప్పుడు కూతలు కూస్తే నాలుక కోస్తామని వారు అన్నారు.. నోరు ఉన్నదని ఇష్టమున్నట్టు మాట్లాడితే సహించబోమని వారన్నారు.. పావని గౌడ్ నువ్వు చూపించిన కెనాల్ వేములవాడ నియోజకవర్గం సంబంధించిందా ఎక్కడిదో కెనాల్ చూపించి మా నాయకుడి పైన బురదజల్లే ప్రయత్నం చేస్తే నాలుక కోస్తాం అని వారన్నారు మా నాయకుడు నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తున్న ఏకైక నాయకుడు ఆది శీనన్న అని వారన్నారు. అనంతరం సిఐ సానుకూలంగా స్పందించి వారి పైన తగు చర్యలు తీసుకుంటామని వారు అన్నారు, ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కూరల శ్రీశైలం, తోట రాజేష్, మిట్ట సంతోష్, మాజీ కౌన్సిలర్ లక్ష్మి నాగభూషణం, మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గడ్డం రేణుక, వేములవాడ పట్టణ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చింతకింది లత, పందిళ్ళ రేణుక, తదితరులు పాల్గొన్నారు

మంథని వార్త

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలి

మంథని(ప్రభాతవార్త:



తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం చేయాలని ఉద్యమకారులు సీఎం రేవంత్ రెడ్డికి పోస్ట్ కార్డులు ద్వారా వినతి తెలిపారు. బుధవారం మంథని పట్టణంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ ఆదేశానుసారం గౌరవ అధ్యక్షుడు కొండేటి మారుతి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నూనె రాజేశం, ఉపాధ్యక్షురాలు ముస్కె ఈశ్వరమ్మ సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారులకు 250 గజాలు ఇంటి స్థలం, ప్రతినెల 25 వేల పెన్షన్, మంజూరు చేయాలని పోస్ట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కన్వీనర్ బేతు వనజా రాణి, జిల్లా కార్యదర్శి సులోచన, రామగిరి మండల అధ్యక్షురాలు మల్లేశ్వరి, రామగిరి మండలం ఉపాధ్యక్షురాలు రాజ్యలక్ష్మి, నాయకులు మంథని సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్మీడియట్ పరీక్షలు

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభం అయ్యాయి. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మండలంలోని ఇంటర్మీడియట్ విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. మొదటి రోజు ఫస్టియర్ విద్యార్థులకు జరిగిన పరీక్షల్లో 149 మందికి గాను 143 మంది విద్యార్థులు హాజరై పరీక్షలు వ్రాశారని, 6 గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని ప్రిన్సిపల్ బన్సిలాల్ తెలిపారు. అదేవిధంగా జనరల్ ఫౌండేషన్ కోర్సులో 21 మంది విద్యార్థులకు గాను 20 మంది విద్యార్థులు హాజరై పరీక్ష వ్రాయగా, ఒక విద్యార్థి గైర్హాజరయ్యాడని తెలిపారు.

## మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ

ముత్తారం, ప్రభాతవార్త.



మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ డైరీ, 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను పెద్దపల్లి జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ కార్యాలయంలో డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ అన్న ప్రసన్న కుమారి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ శ్రీవాణి, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.దేవిసింగ్, జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్, ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్, తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్.వెంకటేశ్వర్లు, కె.రమేష్, బి.సాలమ్మ, దయామణి, కలీముద్దీన్, సువార్త, సరస్వతి, షీలారాణి తదితరులున్నారు.

## అంజిరెడ్డి కి ఓటు వేసిన గ్రాడ్యూట్ ఓటర్లకు కృతజ్ఞతలు

ప్రభాత వార్త వీర్నపల్లి:



భారతీయ జనతా పార్టీ గ్రాడ్యూట్ ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్న మెయిల్ అంజిరెడ్డి కి ఓటువేసి గెలిపించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండల భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ లక్పతి నాయక్ ఈ సందర్భంగా లక్పతి నాయక్ మాట్లాడుతూ వీర్నపల్లి మండలంలో చిన్న మెయిల్ అంజిరెడ్డి గెలుపు కొరకు గెలిపించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు

## గొల్లపల్లిలో పోచమ్మ బోనాల పండుగ

చందుర్తి మార్చి 5 ప్రభాతవార్త:



చందుర్తి మండలంలో ఆశిరెడ్డిపల్లి అనుబంధ గ్రామమైన గొల్లపల్లి లో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 7వ తేదీన జరిగే శ్రీ చౌడాలమ్మ తల్లి పట్నాల మహోత్సవంలో భాగంగా బుధవారం మొదటి ఘట్టమైన శ్రీ పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించారు, పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పోచమ్మ తల్లి దీవెనలు గ్రామ ప్రజలపై ఉండి అందరూ ఆయురారోగ్యాలతో వచ్చని పంట పొలాలతో విలసిల్లే ల దీవించమని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు బొజ్జ గంగయ్య సంఘ సభ్యులు బొజ్జ రాములు,బొజ్జ మల్లేశం,బొజ్జ రాజయ్య,బొజ్జ దేవరాజు,బొల్లు గంగ తిరుపతి, బొల్లు గంగరాజు,బొజ్జ అనిల్,బొజ్జ తిరుపతి,మహేందర్, గణేష్,బొంగు తిరుపతి,రాజు,మల్లన్న యూత్ సభ్యులు శ్రీకృష్ణ యూత్ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మల్క కోమురయ్య గెలుపు పట్ల ఉపాధ్యాయుల హర్షం

బుగ్గారం- ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో ఇటీవల కరీంనగర్ నిజామాబాద్ అదిలాబాద్ మెదక్ నియోజకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా తపస్ బలపరిచిన శ్రీ మల్కా కొమురయ్య ఒకటో నెంబర్ ప్రాధాన్యత ఓటుతో నే మునుపెన్నడూ లేని విధంగా రికార్డు స్థాయిలో విజయం సాధించడం జరిగింది. ఇట్టి ఘనవిజయాన్ని పురస్కరించుకొని బుగ్గారం మండల తపస్ సంఘ నాయకులు మండల కేంద్రంలోని ఎమ్మార్సీలో బుగ్గారం మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు గారికి మరియు బుగ్గారం కాంప్లెక్స్ హెచ్ఎం మోహన్ రెడ్డి గారికి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు స్వీట్లు ఇచ్చి తమ ఆనందాన్ని పంచుకొని విజయోత్సవం జరుపుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్ట శ్రీనివాస్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి తమ అభ్యర్థి అయిన శ్రీ మల్కా కొమురయ్య గారిని ఒకటో నెంబర్ ప్రాధాన్యతతోనే గెలిపించి నందుకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ఉపాధ్యాయులకు ఉన్నటువంటి 317 జీవో స్పౌస్ బదిలీలు పెండింగ్లో ఉన్న డిఎలు పిఆర్సి మరియు పదోన్నతులు తదితర సమస్యలను ఎమ్మెల్సీ గారి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని రొట్టె శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో బుగ్గారం మండల తపస్ అధ్యక్షులు సతీష్ మరియు ప్రధాన కార్యదర్శి ప్రకాష్ జిల్లా బాధ్యులు రఘునందన్ కిషోర్ శ్రీలత దొంతుల శ్రీధర్ ప్రణీత్ లచ్చన్న ప్రసాద్ పాల్గొన్నారు

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ

**- 25 కిలోల బియ్యం అందజేత**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన రత్న రాజయ్య ఇటీవల మరణించగా కాంగ్రెస్ నాయకులు బుధవారం పరామర్శించారు. మృతుని చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం కుటుంబ సభ్యులకు 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి, సుదాడి సంపత్ రావు, ఎండి.రజాక్, రత్న కొమురయ్య, రత్న శంకర్, రత్న నాగరాజు, కలువల మొగిలి, రత్న సమ్మయ్య, రత్న రమేష్ తదితరులున్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ముత్తారం, ప్రభాతవార్త.
ముత్తారం మండలంలోని పారుపల్లి 11 కెవి లైన్ మరమ్మత్తుల దృష్ట్యా, చెట్ల కొమ్మలను తొలగించడం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని టిజిఎన్పిడిసిఎల్ ముత్తారం ఆదనపు సహాయక ఇంజనీర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

## మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:



అంతర్గాం మండలం మూర్మూర్ గ్రామంలోని మోడల్ అంగన్‌వాడీ కేంద్రంలో పిడి వేణుగోపాల్ రావు అధ్యక్షతన అంగన్‌వాడీ టీచర్ పెండ్యాల విమల ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా వేడుకలను బుధవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పిడి వేణుగోపాల్ రావు, అంతర్గాం తహశీల్దార్ తూం రవీందర్ పటేల్, సిడిపిఓ అలేఖ్య పటేల్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు పలు పోటీలను నిర్వహించి, అనంతరం ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతుల ప్రదానం చేశారు. తదనంతరం గర్భిణులకు, బాలింతలకు శ్రీమంతాలు నిర్వహించి, శాలువా కప్పి సన్మానించారు. ఆరు నెలలు నిండిన పిల్లలకు అన్న ప్రసన్న చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, పంచాయతీ కార్యదర్శి కమల, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ లీల, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, ఎఎన్ఎంలు అన్నపూర్ణ, శిరీష, ఆశ వర్కర్లు, కమిటీ సభ్యులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

ఓదెల ప్రభాతవార్త:



ఓదెల మండలం లోని పొత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో కనగర్తి గ్రామ పరిసర ప్రాంతం లో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారం పై పొత్కపల్లి పోలీసులు తనకి నిర్వహించగా పేకాట ఆడుతున్న 7 గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 4400/ రూపాయలు, 6 మొబైల్ ఫోన్లు పేక పత్తాలు స్వాధీనం చేసుకొని ఏడుగురు వ్యక్తుల పైన కేసు నమోదు చేసి పరిశోధన చేస్తున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ గ్రామాలలో పేకాట, కోడి పందాలు ఆన్లైన్ బెట్టింగులు, క్రికెట్ బెట్టింగ్, బహిరంగ ప్రదేశంలో జూదం, మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే పొత్కపల్లి ఎస్ఐ నెంబర్ 8712656514, కు సమాచారం అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ఎంతటి వారినైనా చట్టప్రకారం శిక్షించడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించినారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. . ఈ తనిఖీ లో పొత్కపల్లి ఎస్సై దీకొండ రమేష్ తో పాటు, ఏఎస్ఐ రత్నాకర్ ,హెడ్ కానిస్టేబుల్ కిషన్ , కానిస్టేబుల్స్ అశోక్, రమేష్ లు పాల్గొన్నారు.

## ప్రజాధనం వృధా చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలి

### బిజెపి మండల అధ్యక్షులు ఊర నవీన్ రావు

గణపురం మార్చి 05 ప్రభాతవార్త

ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పాలని బిజెపి మండల శాఖ అధ్యక్షులు ఊర నవీన్ రావు బుధవారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీ లో చేరిన10 మంది ఎమ్మెల్యే ల పై అనర్హత వేటు వేయకూడదని సుప్రీంకోర్టు లాయర్లకు 22 లక్షల లు ఫీజుగా తెలంగాణ రాష్ట్ర ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ప్రజాధనాన్ని తన పార్టీ కోసం వాడుకుంటున్న సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎలక్షన్ సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు నిధులు లేవంటూ ప్రజా ధనాన్ని పార్టీ కోసం వాడుతున్నారని వారిపై అనర్హత వేటు పడితే నష్టం ప్రభుత్వానికా లేక పార్టీ కా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.

## విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

గొల్లపల్లి ప్రభాతవార్త:



పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాల సాధన కోసం విద్యార్థులు ఒత్తిడి లేకుండా ప్రణాళికాబద్ధంగా చదవాలని ఎలాంటి భయాం దోళనలకు గురి కావద్దని గొల్లపల్లి ఎస్ ఐ చిర్ర సతీష్ అన్నారు. రాబోయే పదవతరగతి పరీక్షల పై గొల్లపల్లి మోడల్ స్కూల్ లో విద్యార్థులకు అవగాహన కల్పించారు వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికావద్దని ప్రశాంత మైన ఆలోచనలతో మనోధైర్యంతో పరీక్షలకు సిద్ధం కావాలని విద్యార్థిని, విద్యార్థులకు సూచించారు. ప్రతి ఒక్కరూ ఉత్తీర్ణత సాధించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు సుంకర రవి కుమార్ ,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ధర్మారంలోహార్ట్ ఫుల్ నెస్ సంస్థ నిర్వహిస్తున్న ధ్యానోత్సవం

ధర్మారం ప్రభాతవార్త:

ధర్మారం మండలం ధర్మపురి ఈరోజు జరిగిన కార్యక్రమంలో హార్ట్ ఫుల్ నెస్ సంస్థ ఆధ్వర్యంలో ధర్మారం మార్కెట్ యార్డు ఆవరణలో రామచంద్ర మిషన్ నిర్వహిస్తున్న, మూడు రోజుల ఉచిత ధ్యాన శిక్షణ తరగతుల సాయంత్రం ఆరు గంటల 30 నిమిషాల నుండి 8 గంటల వరకు నిర్వహించబడును, ఇట్టి జ్ఞాన శిక్షణ తరగతులకు 15 సంవత్సరాల వయసు పైబడిన వారందరూ ఈ శిక్షణకు అర్హులే, ముఖ్యంగా విద్యార్థులలో జ్ఞాపకశక్తి మరియు ఏకాగ్రత పెంపొందుతారు.

## మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకారం

### -దంపతులను అభినందించిన సదాశయ ఫౌండేషన్

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖనిలోని ఉల్లిగడ్డల బజార్‌లో హోల్ సేల్ వ్యాపారం నిర్వహిస్తున్న కొత్త చంద్రప్రసాద్ వరలక్ష్మి దంపతులు మరణానంతరం నేత్ర, అవయవ, దేహదానంకు అంగీకరించారు. వరలక్ష్మి పుట్టినరోజు సందర్భంగా తమ ఇద్దరి మరణానంతరం ఇద్దరి నేత్రాలు, అవయవాలు, దేహదానాలను చేస్తామని దంపతులిద్దరూ అంగీకారాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా వారి నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, సదాశయ ఫౌండేషన్ జాతీయ ముఖ్య సలహాదారులు, ఎస్ఎంఎస్ ప్లాంట్ ప్రాజెక్ట్ మాజీ ఆఫీసర్ నూక రమేష్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వాసు కు దంపతులు వారి అంగీకార పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేత్ర అవయవాలు దానం చేసి పలువురికి పునర్జన్మ కల్పించాలని సంకల్పించడం, అలాగే తమ దేహాలను వైద్య విద్యార్థుల పరిశోధన కోసం దోహదపడాలని తీసుకున్న నిర్ణయం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా నిలిచారని కొనియాడారు. అనంతరం దంపతులకు అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రప్రసాద్ తల్లిదండ్రులు కొత్త రాజయ్యవజ్రమ్మతోపాటు బంధువులు గుండా శంకరయ్య, గుండా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నిరుపేద కుటుంబానికి సాయం అందించిన సముద్రాల రమేష్ గుప్తా

ఎండపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని అంబారిపేట గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన సుంకె పోచయ్య కు ఇటీవలే కుడికాలు వ్యాధి సంక్రమణకు(ఇన్ఫెక్షన్ )గురి కాగా తన కాలిని వైద్యులు తొలగించడం జరిగింది, ఆ నోట ఈ నోట సమాచారం అందుకున్న, తెలంగాణ ఆర్య వైశ్య పేద కుటుంబాల సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సముద్రాల రమేష్ గుప్తా చేతుల మీదుగా ,50 కేజీ ల బియ్యంతో పాటు వెయ్యి రూపాయల నగదును,నేడు జరుగనున్న తెలంగాణ ఆర్యవైశ్య కార్పోరేషన్ చైర్మన్ కాల్వ సుజాత కుమారుడు సాయి ప్రభు వివాహ మహోత్సవాన్ని పురస్కరించుకొని బాధిత కుటుంబానికి అండగా,అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రముఖ ఎంఆర్ పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మోకెనపల్లి సతీష్ మాదిగ, ఎంఆర్ పిఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరెల్లి అనిల్, , గ్రామస్తులు శ్రీహరి, మోహన్, శిరీష్ ,మధు, తదితరులు ఉన్నారు

## పురాతన కాలం వెండి నాణేలు లభ్యం

పెగడపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని బత్కేపల్లి గ్రామంలో బుధవారం శివారులోని పెద్దగుట్ట వద్ద ఉపాధి హామీ పథకంలో భాగంగా బతికే పల్లి పెద్దగుట్టకు కాలువ తవ్వుతుండగా అక్కడ దావుల జమున ,మల్యాల శ్యామల అనే వారికి ఉర్దూ భాషలో ఉన్నటువంటి పురాతన కాలం నాటి సుమారుగా 20 వెండి నాణాలు బయటపడినాయి అక్కడ ఉన్న పంచాయతీ కార్యదర్శి నిఖిల్ రెడ్డి ఉన్నత అధికారులకు సమాచారం అందించగా పెగడపల్లి ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ రవి కిరణ్ , రెవెన్యూ ఇన్స్పెక్టర్ జమున మరియు పోలీసు కానిస్టేబుల్ సంపత్ బతికేపల్లి గ్రామంలోని పెద్దగుట్ట వద్దకు చేరుకొని ఆర్ ఐ జమున పంచనామ నిర్వహించి అట్టి నాణాలు స్వాధీనం చేసుకొని పురావస్తు శాఖ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

## రేషన్ బియ్యం పట్టివేత

### - కేసు నమోదు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం చల్లూరు గ్రామంలో బుధవారం పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా ఎపి 15 వై 4825 నంబర్ గల ఆటోలో క్వింటాల్ 70 కిలోల రేషన్ బియ్యం ను పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మార్కండేయ కాలనీ చెందిన డ్రైవర్ పర్వతం ప్రసాద్ అక్రమంగా అనుమతి లేకుండా తరలిస్తున్నాడు. కాగా ఆటో ను అదుపులోకి తీసుకుని ప్రసాద్ తో పాటు కొనుగోలు చేసిన వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

# మెట్‌పల్లి బస్టాండ్‌లో..
# నిద్రమత్తులో నిఘానేత్రాలు..!

మెట్‌పల్లి,ప్రభాతవార్త:




అధిక సంఖ్యలో ప్రయాణికులు గల మెట్పల్లి డివిజన్ కేంద్రంలో గల బస్టాండ్ లో దొంగతనాలు జరుగుతున్నా.. నిఘా నేత్రాలు మాత్రం నిద్రమత్తులో(పనిచేయకుండా) జోగుతున్నాయని..ఆర్టీసీ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వివరాల్లోకి వెలితే..పేరుకే పెద్ద బస్టాండ్ అయిన మెటుపల్లి ఆర్టీసీ బస్టాండ్ లో రెండే రెండు సీసీ కెమెరాలు పనిచేయకుండా వున్నాయి. కాగా ఆర్టీసీ కార్గో వారు బస్టాండ్ లో స్వంతంగా వారి పరిధిలో మూడు కెమెరాలు ఏర్పాటు చేసుకున్నామని నిర్వాహకులు తెలిపారు. దీంతో అధిక రద్దీ కలిగిన బస్టాండ్ లో సీసీ కెమెరాలు తుప్పు పట్టినాయని,ఈ విషయం జేబు దొంగలకు కూడా తెలిసినట్లుంది..అందుకే కాబోలు ఇటీవల బస్ ఎక్కే ప్రయత్నం లో దొంగలు తమ చేతులకు పని చెబుతూ..అందిన కాడికి దోచుకుంటున్నారు.ఈ మధ్యలో బంగారు



ఆభరణాలు దొంగతనం చేస్తున్న వారిని ప్రయాణికులు పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఏది ఏమైనా బస్టాండ్ లో దొంగతనాలు,గొడవలు లాంటి సంఘటనలు జరిగితే మాత్రం నేరస్తులను గుర్తించడం పోలీసులకు సవాల్ గా మారడం ఖాయం. బస్టాండ్ లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని పోలీసులు ఆర్టీసీ డిఎం కు తెలిపినా..డిఎం మాత్రం పట్టించుకోవడం లేదని వినికిడి.ఇకనైనా జిల్లా స్థాయి ఉన్నతాధికారులు స్పందించి ప్రయాణికుల భద్రతకు సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు

**-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్**

**-పరీక్ష కేంద్రాలను పరిశీలించిన సిపి**

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ అన్నారు. బుధవారం గోదావరిఖనిలోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించి, పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్ 2023 అమలు చేసినట్లు తెలిపారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది, అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్



నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్‌లు ఇంద్రసేన రెడ్డి, రవీందర్‌లు, రామగుండం సిఐ ఓ.ప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాల నియంత్రణలో, నిందితులను పట్టుకోవడంలో జాగిలాల పాత్ర కీలకం

**- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్**

**-నేర నిరోధక చర్యల్లో జిల్లా పోలీస్ జాగిలాల పనితీరు ప్రశంసనీయం**

**-జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పోలీస్ జగిలాలు నేర పరిశోధన, భద్రతా చర్యలు, మాదకద్రవ్యాల నియంత్రణ, మరియు విపత్తు పరిస్థితుల్లో కీలక పాత్ర పోషిస్తున్నాయిని,శిక్షణా సామర్థం వల్ల పోలీసులు విభిన్న ఆపరేషన్లలో వీటిని వినియోగిస్తున్నారని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా పోలీస్ పరేడ్ మైదానం దగ్గర పోలీస్ జగిలాల కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక గదులను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... పోలీస్ జాగిలాలకు ఇంతకు ముందు ఎస్సా రెస్పీ క్వార్టర్స్ లో ఉండేది అక్కడ సరైన వసతులు లేవని జిల్లా ఎస్పీ మా యొక్క దృష్టికి తీసుకురావడం జరిగిందని వీటికి శాశ్వతంగా గదులను కేటాయించాలని ఉద్దేశంతో వీటిని ప్రారంభించడం జరిగింది అని అన్నారు. జగిలాలు నేరాల నిరోధం, విచారణ మరియు భద్రతాపరమైన చర్యల్లో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయి. వీటి అధిక సామర్థం, విశ్వసనీయత మరియు ప్రత్యేక శిక్షణ కారణంగా పోలీస్ వారికి ఎంతగానో సహాయపడతాయి అని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విశ్వాసానికి మారు పేరుగా నిలిచే జాగిలాలు పోలీస్ శాఖకు నేర పరిశోధనలో కీలకంగా మారుతున్నాయిని హత్యలు, దోపిడీలు, దొంగతనాలు జగిన సమయంలో నిందితులను పట్టించడం, సంఘవిద్రోహులు అమర్చే పేలుడు పదార్థాలను గుర్తించి భారీ ప్రాణ, ఆస్తి నష్టం నివారించడంలో పోలీసు జాగిలాలు అత్యంత కీలక పాత్రను పోషిస్తున్నాయిని అన్నారు. మాదకద్రవ్యాలు బాంబులు , మరియు ఇతర అనుమానాస్పద వస్తువులను గుర్తించడంలో ఇవి చాలా ఉపయోగకరంగా ఉంటా యిని జిల్లాలో అనేక కేసులను ఛేదించడంలో మరియు ఆధారాల సేకరణలో వీటి పనితీరు ప్రశంసనీ యమైనది అని అన్నారు. ప్రస్తుతం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆరు జగిలాలు ఉన్నాయని, వీటి నిర్వహణ కోసం ప్రత్యేక శిక్షణ పొందిన సిబ్బంది ఉన్నారని వెల్లడించారు. ఈ సందర్భంగా పోలీస్ జాగిలాల కోసం గదులను ఏర్పాటుకు సహాయం చేసిన జిల్లా కలెక్టర్ కి ఎస్పీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా శిక్షణ సమయంలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మెడల్ ను సాధించిన డాగ్ ను కలెక్టర్ గారు ప్రత్యేకంగా అభినందించి మెడల్ ను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బీమ్ రావు,డిఎస్పి లు రఘు చంధర్, రాములు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, టౌన్ ఇన్స్పెక్టర్ వేణు గోపాల్, డిసిఆర్బి ఫింగర్ ప్రింటర్ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్ ఆరిఫ్ అలీ ఖాన్, శ్రీధర్, మరియు ఆర్ఎస్ఐ లు, డాగ్స్ హాండ్లర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కోలేటి దామోదర్

గోదావరిఖని, ప్రభాతవార్త:



రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌ను రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చెర్మన్ కోలేటి దామోదర్ ఎర్రవెల్లి ఫామ్ హౌస్‌లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్‌కు రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చెర్మన్ కోలేటి దామోదర్ శ్రీ షిర్డీ సాయి నాథుని ప్రసాదాలతోపాటు సాయినాథుని చిత్ర పటాన్ని అందజేసి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

## హుజురాబాద్, జమ్మికుంటలో ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యాశాఖ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్మీడియట్ పరీక్షలను అత్యంత కట్టుదిట్టమైన ఏర్పాట్లతో నియమావళికి లోబడి ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరిగే విధంగా సకల విధాలుగా ఏర్పాట్లు చేసింది. రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారుల ఆధేశాల మేరకు హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండల కేంద్రాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు గురువారం ప్రారంభమయ్యాయి. హుజురాబాద్‌లో మూడు పరీక్ష కేంద్రాలలో 813 మంది గాను 795మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు సంబంధిత విద్యాశాఖ అధికారులు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 284మందికి గాను, 279మంది హజరైనారు. మైనార్టీ గురుకుల పాఠశాలలో 243మందికిగాను 242మంది పరీక్షలు రాయగా, కాకతీయ జూనియర్ కళాశాలలో 286మందికిగాను 274మంది పరీక్షలు రాసినట్లు అధికారులు వెల్లడించారు. ఇది ఇలా ఉండగా, జమ్మికుంట మండల కేంద్రంలో ప్రారంభమైన ఇంటర్ మొదటి పరీక్షలలో పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, కాకతీయ జూనియర్ కళాశాల, స్రవంతి జూనియర్ కళాశాలలో మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసారు. మొదటి సంవత్సరం పరీక్షలకు 761మంది విద్యార్థులు పరీక్షలు రాయవల్సి ఉండగా, మొదటి రోజు 46మంది విద్యార్థులు పరీక్షలకు గైర్హాజనారు. పరీక్ష కేంద్రాల వద్ద పోలీసులు 144 సెక్షన్‌ను అమలు చేస్తున్నారు. విద్యార్థులు పరీక్షకు 5నిమిషాల ముందే లోనికి అనుమతిస్తున్నారు. 5నిమిషాలు ఆలస్యం అయిన వారికి అనుమతిలేదని పరీక్ష కేంద్రానికి చెందిన నిర్వాహకులు తేల్చి చెప్పారు. ప్రశాంతమైన వాతవారణంలో పరీక్షలు జరుగుతున్నట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, పరీక్షల సూపరిండెంట్ సిహెచ్ తిరుపతి, పలు పరీక్షల కేంద్రాల ఛీఫ్ సూపరిండెంట్లు ప్రసాద్, వేణుమాదవ్, కుమారస్వామిలు పేర్కొన్నారు.